# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 32 ❖ Issue - 8 ❖ October 2025




OWN AN

# AWARD-WINNING FRANCHISE




Entrepreneur FRANCHISE 500 2023 TOP LOW-COST FRANCHISE

Entrepreneur 45TH ANNUAL FRANCHISE 500 TOP LOW-COST 2024

Entrepreneur FRANCHISE 500 TOP LOW-COST FRANCHISE 2022

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

Volume-32 Issue-8
October 2025

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West



ముఖచిత్రం: దీపావళి
వడ్డాది పాపయ్య


న్యూయార్క్‌లో స్కూల్ పిల్లలకు బ్యాగుల పంపిణీ
16





అమెరికా వ్యాప్తంగా తానా పాఠశాల తరగతులు
18

హుషారుగా తానా మిడ్ అట్లాంటిక్ లేడీస్ నైట్
32





తానా మిడ్ అట్లాంటిక్ వన భోజనాలు
35

వర్ణ మాంత్రికుడు వడ్డాది పాపయ్య
40




## ఇంకా...


Editorial ... 05
TANA Foundation Donation Form ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
రైతు కోసం తానా ... 13
న్యూ ఇంగ్లాండ్‌లో తానా కళాశాల పరీక్షలు ... 17
ఆస్టిన్‌లో ప్రారంభమైన పాఠశాల తరగతులు ... 19
అట్లాంటాలో తానా పాఠశాల తరగతులు ... 20
చార్లెట్‌లో తానా కళాశాల కూచిపూడి పరీక్షలు ... 22
తందనానా-2025 అంతర్జాతీయ సంగీత పోటీ ... 24
చార్లెట్‌లో ఘనంగా తానా 5కె రన్ ... 26
న్యూజెర్సీలో తానా గ్రేస్ ఫౌండేషన్ 5కె రన్ ... 28
అట్లాంటాలో తానా హైక్ అండ్ కనెక్ట్ కార్యక్రమం ... 30
మిన్నియా పొలిస్‌లో తానా ఫుడ్ డొనేషన్ ... 38
గాన సరస్వతి మిగిల్చిన అమృత గీతాలు
- కె. రామచంద్రారెడ్డి ... 43
కథ - ప్రెస్ అంకుల్-పద్మిని ప్రీమియర్
- శ్రీఊహ ... 47
వంశీ పాలమారిన జ్ఞాపకాలు
మధుపర్కాల రావుడు ... 52
జ్ఞాపకాలు - రెప్పల్లో దాగిన చూపులు
- ఎ.ఎన్. జగన్నాథ శర్మ ... 60
సినిమా - అమ్మ తల్లో!
పెద్ద హీరోయిన్‌లంతా తల్లులే!
- జలపతి & శ్రీ అట్లూరి ... 64



## సంపాదకీయం

అమెరికాలో ప్రవాస భారతీయుల పరిస్థితి నెమ్మదిగా కుదుటపడుతోంది. వ్యాపార వాణిజ్య ఒప్పందాలు కూడా కుదరబోతున్నాయి. అయినా మన జాగ్రత్తలో మనం ఉండడం అవసరం. గొప్పలకి పోకుండా, అమెరికా సంస్కృతిలో భాగంగా మన జీవనవిధానాన్ని మార్చుకోవటం అవసరమన్న సంగతి ఇటీవల కొన్ని సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

వైట్ హౌస్‌లో ఇటీవల కాలంలో దీపావళి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ ఆనవాయితీ ప్రకారం ఈ సంవత్సరం కూడా దేశాధ్యక్షులు ట్రంప్ సారధ్యంలో దీపావళి పండుగ వైభవంగా జరుపుకున్నారు. ఇది భారతీయులందరికీ గర్వకారణం.

ఈ పండుగ వాతావరణంలో తెలుగువారికి సుపరిచితమైన రావు బాలసరస్వతి గొంతు మూగబోయింది. నూరు వసంతాల దగ్గర్లో ఉండగా (97వ ఏట) ఆవిడ హైదరాబాదులో కన్నుమూసారు. ఒక తరంవారికి సుపరిచితమైన గొంతు ఆవిడది. కానీ ఇంట్లో ఆంక్షలవల్ల ఆమె పాడటం ఆపేసారు. ఆవిడ భాషలో చెప్పాలంటే నిజానికి ఆరోజే ఆవిడ మరణించారు. కానీ ఆ విషాదాన్ని తట్టుకొని జీవితాన్ని కొనసాగించినప్పటికీ ఆ బాధ ఆవిడని వెన్నాడుతూనే ఉంది. ఆమెని స్మరించుకుంటూ తన జీవిత వివరాలతో వ్యాసాన్ని మీకందిస్తున్నాం.

ఇప్పటికీ స్వాతి వంటి వారపత్రికల ముఖచిత్రాలుగా వడ్డాది పాపయ్య చిత్రాలు చూస్తూనే ఉన్నాం. వేలాది చిత్రాలు గీసిన చరిత్ర ఆయనది. ఆనాటి యువ, జ్యోతి, ఆంధ్రజ్యోతి, చందమామ వంటి అనేక పత్రికలు ఆయన బొమ్మలు లేకుండా రాలేదంటే అతిశయోక్తి కాదు. ఆయన్ని గుర్తు చేసుకుంటూ ఆయన గీసిన కొన్ని చిత్రాలతో ప్రత్యేక వ్యాసం ఈ సంచికలో ప్రచురిస్తున్నాం. ఇవే కాకుండా తానా కార్యక్రమాల వివరాలు, కథ, ఇతర శీర్షికలతో ఈ సంచిక మిమ్మల్ని అలరిస్తుందని ఆశిస్తున్నాం.

పాఠకులకు దీపావళి శుభాకాంక్షలతో...

ధన్యవాదాలతో...

**సాయి బ్రహ్మానందం గొర్తి**

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027


**Naren Kodali**
*President*


**Srinivas Lavu**
*Executive Vice President*


**Niranjan Srungavarapu**
*Past President*


**Sunil Pantra**
*Secretary*


**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*


**Lokesh Konidala**
*Joint Secretary*


**Rajesh Yarlagadda**
*Joint Treasurer*


**Sai Bollineni**
*Community Service Coordinator*


**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*


**Sohini Ayinala**
*Women Services Coordinator*


**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*


**Krishna Prasad Sompally**
*International Coordinator*


**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*


**Madhuri Yeluri**
*Health Services Coordinator*


**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*


**Paramesh Devineni**
*Media Coordinator*


**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*


**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*


**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*


**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS



**Sudheer Chand Narepalepu**
*New Jersey*



**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Bhakta Balla**
*Foundation Trustee*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Dr. Prasad Nalluri**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Srinivas Oruganti**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

www.techinsurancеinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

HEALTH INSURANCE FOR CORPORATIONS

VISITORS INSURANCE

BUSINESS INSURANCE

COMMERCIAL PROPERTY INSURANCE

# PROTECT THE THINGS THAT MATTER MOST!



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా
# TARPAULINS



SCAN FOR DONATION

PER EACH TARPAULIN: **$25**



"Support our farmers with multi-use “Tarpaulins” for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."



**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతు కోసం తానా

వితనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

SCAN FOR DONATION



**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# న్యూయార్క్‌లో స్కూల్ పిల్లలకు బ్యాగుల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూయార్క్ బృందం ఆధ్వర్యంలో విండాంచ్ యూనియన్ ఫ్రీ స్కూల్ డిస్ట్రిక్ట్‌లోని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, సామాగ్రిని పంపిణీ చేశారు. తానా కోశాధికారి రాజా కసుకుర్తి బ్యాక్‌ప్యాక్ స్పాన్సర్‌గా వ్యవహరించారు. దాదాపు 100 మంది విద్యార్థులకు బ్యాక్‌ప్యాక్‌లను తానా టీమ్ అందజేసింది. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి నాయకత్వంలో, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని సహకారంతో అమెరికాలోని కమ్యూనిటీకి సేవ చేయడానికి తానా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని వివిధ చోట్ల నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని తానా న్యూయార్క్ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు సుచరిత అనంతనేని, రాజిత







కల్లూరి, జితేంద్ర యార్లగడ్డ, దిలీప్ ముసునూరి, ప్రసాద్ కోయి, శ్రీనివాస్ నడెళ్ల సమన్వయం చేశారు. తానా కిడ్ వాలంటీర్లు సుదీక్ష ముసునూరి, సుహాస్ ముసునూరి, సమన్విత మిన్నెకంటి, ఆశ్రిత కోయి, శరణ్ సాయి భర్తవరపు, గీతిక చల్లా, రాజిత్ రెడ్డి, రమ్య రెడ్డి, లోహితాక్ష్ సాయి నడెళ్ల కూడా ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారు. కమ్యూనిటీ లీడర్ ప్రసాద్ కంభంపాటి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టినందుకు తానాను అభినందించారు.

విండాంచ్ యూనియన్ ఫ్రీ స్కూల్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ మరియు ఉపాధ్యాయులు తమ పాఠశాలను బ్యాక్‌ప్యాక్ కార్యక్రమానికి ఎంపిక చేసి, తమ సేవా కార్యక్రమాలలో భాగంగా పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు తానాకు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూ ఇంగ్లాండ్‌లో తానా కళాశాల పరీక్షలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కళాశాల పరీక్షలు న్యూ ఇంగ్లాండ్‌లో విజయవంతంగా పూర్తి చేసారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్.పి.ఎం.వి.వి) సహకారంతో కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక గాత్రం మరియు వీణలలో వివిధ స్థాయిలలో తరగతులను నిర్వహించి వార్షిక థియరీ, ప్రాక్టికల్ పరీక్షలను తానా కళాశాల ద్వారా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తీర్ణులైన వారికి డిప్లొమాలు అందిస్తోంది. స్థానికంగా ఉన్న కళాకారులు తానా కళాశాల ద్వారా తమ కళను మెరుగుపరుచుకునే అవకాశం ఈ కళాశాల ద్వారా లభించింది. ఎస్.పి.ఎం.వి.వి విశ్వవిద్యాలయం మార్గదర్శకాల ప్రకారం తానా కళాశాల బృందం న్యూ ఇంగ్లాండ్‌లోని బోస్టన్‌లో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించింది. కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక సంగీతంలో నిర్వహిస్తున్న కోర్సులకు అమెరికా అంతటా ప్రాచుర్యం వుంది.

తానా కళాశాల చైర్మన్ శ్రీమతి మాలతీ, తానా ప్రెసిడెంట్ డాక్టర్ నరేన్ కొడాలి కళాశాల పరీక్షా విధానంలో మార్పులు అన్ని తరగతులు వారికి ప్రేరణ కలిగిస్తున్నాయని సంతృప్తి వ్యక్తపరిచారు.



తానా న్యూ ఇంగ్లాండ్ రీజినల్ కోఆర్డినేటర్ మౌనిక మానికొండ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాల పరీక్షలకు ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్ సోంపల్లి ఇన్విజిలేటర్‌గా వ్యవహరించారు, మన సంప్రదాయాలు పెంపొందిస్తున్న తానా కళాశాల ప్రోగ్రాం అందరికి స్ఫూర్తిదాయకం అన్నారు. శైలజ ఈడుపుగంటి ఉపాధ్యాయురాలుగా, తానా ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఎండూరి తానా న్యూ ఇంగ్లాండ్ బోస్టన్ కళాశాలలో ఇద్దరు డాక్టర్లు విద్యార్థులుగా ఉండటం ఈ కార్యక్రమం విశిష్టతను తెలియజేస్తోందన్నారు. తానా చేపట్టిన కార్యక్రమాల్లో మన సంప్రదాయాలను పెంపొందిస్తున్న ఈ కళాశాల కార్యక్రమం అగ్రస్థానంలో వుందని వ్యాఖ్యానించారు. ఆరు రాష్ట్రాలు నుంచి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరకీ తానా న్యూ ఇంగ్లాండ్ రీజినల్ కోఆర్డినేటర్ మౌనిక మానికొండ కృతజ్ఞతలు తెలిపారు.



# అమెరికావ్యాప్తంగా తానా పాఠశాల తరగతులు



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వేదికగా నేటి తరం చిన్నారులకు అందించే సమున్నత సంయుక్త ప్రయత్న రూపమే పాఠశాల. పలు రాష్ట్రాలలో ప్రత్యక్షంగా, అంతర్జాలం వేదికగా తరగతులు పలుదశల్లో పలు విభాగాలకు ఆరంభమయ్యాయి. చిన్నారులకు సరళంగా తెలుగు నేర్పించే అంశాలతో పాఠాలు, అనుభవం ఉత్సాహం గల ఉపాధ్యాయుల సమిష్టి ప్రయత్నంతో తానా పాఠశాల ఎన్నో సంవత్సరాలుగా ప్రవాస తెలుగువారి కుటుంబాలలో భాగమయ్యింది.



తేనెలొలుకు మన మాతృభాష తెలుగు మన పిల్లలకోసం... తలలు మారినా, తరాలు మారినా బంధాలకు మాతృభాషే వారధిగా చరిత్ర సాంస్కృతిక సారధిగా పరిరక్షించుకోవాల్సిన అవసరం, బాధ్యత మనందరిదీ. మనల్ని కని పెంచిన మన తల్లిదండ్రులకూ, మనం కని పెంచు తున్న మన పిల్లలకూ మధ్య బంధం మన మాతృ భాష తెలుగు. అనుభవం గల పెద్దలు తమ వాత్సల్యాన్ని, ప్రేమను పంచుకోవాలన్నా, నేటి తరానికి అది ఆసాంతం కావాలన్నా భాషే బంధానికి మూలం.

మన పిల్లలకు తెలుగు నేర్పిద్దాం...

విశ్వ వేదికపై తెలుగువారిగా గర్విద్దాం...



# అస్టిన్‌లో ప్రారంభమైన తానా పాఠశాల తరగతులు

అమెరికాలోని చిన్నారులకు తెలుగు నేర్పించాలన్న సంకల్పంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) పాఠశాల ద్వారా తరగతులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సంవత్సరం కూడా వివిధ నగరాల్లో తరగతులను ప్రారంభించింది, అస్టిన్‌లో కూడా పాఠశాల 6వ సంవత్సరం తెలుగు తరగతులను ఇటీవల ఘనంగా ప్రారంభించారు. పాఠశాల విద్యార్థిని ఆర్యశ్రీ ప్రార్థనలతో తరగతులు ప్రారంభమయ్యాయి.

పాఠశాలకు జాతీయస్థాయిలో కో–చైర్‌పర్సన్‌గా ఉన్న ఉపాధ్యాయురాలు రజని మారం తరగతులను ప్రారంభించి మాట్లాడారు. తానా పెద్దల సహకారంతో ఈ సంవత్సరం కూడా తరగతులను ఘనంగా ప్రారంభించామని, గత రెండు సంవత్సరాలుగా తెలుగు పిల్లల కోసం పాటన్ ఎలిమెంటరీ స్కూల్‌లోని ఆస్టిన్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ (ఎఐఎస్‌డి)లో తరగతులను నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా అస్టిన్‌తోపాటు ఈ ప్రాంతం చుట్టుప్రక్కల ఉన్న తెలుగువాళ్లు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించి, మాతృభాషాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె తానా నాయకులకు, ఉపాధ్యాయులు వాసవి, శ్వేత, రాజేష్, అనుషలను పరిచయం చేశారు.

ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, కోశాధికారి రాజా కసుకుర్తి, పాఠశాల చైర్ భాను మాగులూరి విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేరోజు, నమోదిత విద్యార్థులకు పుస్తకాలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తెలుగు ఉచ్చారణ తరగతులను ప్రారంభించి, పాటన్ ఎలిమెంటరీ స్కూల్‌లోని ఆస్టిన్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ (ఎఐఎస్‌డి)లో రెండు సంవత్సరాల తెలుగు తరగతులను ప్రారంభించి విజయవంతంగా పూర్తిచేసారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులతోపాటు తల్లితండ్రులు, ఇతరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ రజనీమారం ధన్యవాదాలు తెలియజేసి కార్యక్రమాన్ని ముగించారు.



# అట్లాంటాలో పలక బలపంతో
# తానా పాఠశాల తరగతులు ప్రారంభం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 'పాఠశాల' పేరుతో అమెరికాలోని తెలుగు చిన్నారులకు తెలుగు భాషను నేర్పిస్తున్న సంగతి తెలిసిందే. పాఠశాల 2025-26 నూతన విద్యా సంవత్సరాన్ని అట్లాంటాలో 'పలక బలపం' కార్యక్రమంతో విజయవంతంగా ప్రారంభించింది. గురువుల పరిచయాలతో, తల్లిదండ్రులు-విద్యార్థులతో ప్రత్యక్ష సంభాషణలతో కార్యక్రమం ఆత్మీయంగా సాగింది. తెలుగుభాష, సంస్కృతిని తదుపరి తరాలకు నేర్పించాలన్న లక్ష్యంతో పాఠశాలను ఏర్పాటు చేసినట్లు తానా ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విజయవంతానికి కృషి చేస్తున్న టీచర్లకు, వలంటీర్లకు వారు అభినందనలు తెలిపారు.

పిల్లల నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా డిజిటల్ రైటింగ్ బోర్డులు బహుమతిగా అందజేశారు. తెలుగు ఆటలతో కార్యక్రమం ముగిసింది. ఈ వేడుక కొత్త విద్యా సంవత్సరానికి మంచి శుభారంభంగా నిలిచింది.

ఈ కార్యక్రమం ప్రణాళిక, అమలు పనులను పాఠశాల ప్రాంతీయ ప్రతినిధి సునీల్ దేవరపల్లి, తానా ప్రాంతీయ ప్రతినిధి శేఖర్ కొల్లు నిర్వహించారు. అట్లాంటా పాఠశాల టీచర్ వాణి పలనాటి సేవలను ప్రస్తుతించారు. తానా మాజీ అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తరువాత తానా నాయకులు విద్యార్థులను అభినందిస్తూ ప్రసంగించి, వాణిగారిని శాలువాతో సత్కరించారు.

తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, బోర్డు డైరెక్టర్ భరత్ మద్దినేని,












ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, మహిళా సేవల సమన్వయకర్త సోహ్నీ అయినాలా, పాఠశాల ప్రాంతీయ ప్రతినిధి సునీల్ దేవరపల్లి, సోషియల్ వెల్ఫేర్ కో ఆర్డినేటర్ శేఖర్ కొల్లు, తానా ప్రాంతీయ ప్రతినిధి (సౌత్ ఈస్ట్), అట్లాంటా పాఠశాల టీచర్లు అర్ధిక అన్నే,పూలాని జాస్తి, వాణి పల్నాటితోపాటు, రాజేష్ జంపాల, అనిల్ యలమంచిలి, ఉప్పు శ్రీనివాస్, మురళి బొడ్డు, మాలతి నాగభైరవ, వినయ్ మద్దినేని, కోటేశ్వరరావు కందిమళ్ల, నరేన్ నల్లూరి, యశ్వంత్ జొన్నలగడ్డ, సునీత పొట్నూరు, సురేష్ బండారు, కృష్ణ ఇనవకుతిక తదితరులు పాఠశాల విద్యార్థులకు, టీచర్లకు, తల్లితండ్రులకు అభినందనలు తెలియజేశారు.



# చార్లెట్‌లో తానా కళాశాల కూచిపూడి ప్రాక్టికల్ పరీక్షలు




తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (SPMVV), తిరుపతి, అనుబంధ సంస్థ అయిన తానా కళాశాల, చార్లెట్‌లో కూచిపూడి ప్రాక్టికల్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ఈ పరీక్షలను పర్యవేక్షించి, నిర్వహించడానికి తిరుపతి నుండి విచ్చేసిన డా. ఉప్పురి హిమబిందు (ఎం.పి.ఎ. డ్యాన్స్, ఎం.ఫిల్., పి.హెచ్.డి., అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజిక్, డ్యాన్స్, ఫైన్ ఆర్ట్స్, ఎస్‌పిఎంవివి) గారిని తానా సగౌరవంగా ఆహ్వానించింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక తానా చార్లెట్ బృందం నాయకులు నాని వడ్లమూడి, కిరణ్ కొత్తపల్లి, టాగూర్ మల్లినేని, మాధురి ఏలూరి మరియు నాగ పంచుమర్తి సమన్వయం చేసి, డా. హిమబిందుగారిని, ఉపాధ్యాయురాలు ఝాన్సీ గారిని ఘనంగా సత్కారం చేసారు. అలాగే, పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ఈ బృందం శుభాకాంక్షలు తెలియజేసింది.

తానా కార్యక్రమాల్లో ఒక ముఖ్యమైన మైలు రాయిగా ఈ కార్యక్రమం నిలిచింది, డాన్స్ మరియు సంగీతంలో ఉన్నత డిప్లొమా కోర్సులను తీసుకురావడానికి తానా, ఎస్‌పిఎంవివితో భాగస్వామ్యం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇది సాంస్కృతిక మరియు విద్యా సంబంధాలను మరింత పటిష్టం చేసింది. స్థానికంగా ఉన్న కళాకారులు తానా కళాశాల ద్వారా తమ కళను మెరుగుపరుచుకునే అవకాశం లభించింది.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, తానా వైస్ ప్రెసిడెంట్ శ్రీని లావు, తానా కళాశాల నిర్వాహకులు మాలతి నాగభైరవ తదితరులు ఇందులో పాల్గొన్న స్టూడెంట్లకు అభినందనలు తెలియజేశారు.







అమెరికా
సంఘము
ఉత్తర అమెరికా








TELUGU ASSOCIATI
స్వాగతం



# 🎶 TANDANANA 2025 – అంతర్జాతీయ సంగీత పోటీ 🌍

**Annamayya.org లో రిజిస్ట్రేషన్లు ఇప్పుడు తెరిచి ఉన్నాయి!**
మీకు సంగీతం పట్ల మక్కువ ఉందా? శ్రీ అన్నమాచార్య దివ్య రచనల నుండి మీరు ప్రేరణ పొందారని భావిస్తున్నారా? భక్తి మరియు శ్రావ్యత యొక్క ప్రపంచ వేడుకలో ప్రకాశించడానికి ఇది మీ క్షణం!🌟

## ✅ ఎవరు నమోదు చేసుకోవచ్చు?
ప్రపంచవ్యాప్తంగా అన్ని స్థాయిల సంగీత ప్రియులు - ప్రారంభకుల నుండి నిపుణుల వరకు.

## 📋 పోటీ వర్గాలు:
* సబ్-జూనియర్: 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు
* జూనియర్: 7–15 సంవత్సరాలు
* సీనియర్: 16 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గలవారు

## 🗓️ రిజిస్ట్రేషన్ గడువు: ఆగస్టు 31, 2025
**🔗 ఇప్పుడే నమోదు చేసుకోండి: Annamayya.org**

నమోదు చేసుకున్న తర్వాత, మీరు ఆడిషన్ రౌండ్లు, మార్గదర్శకాలు మరియు ఈవెంట్ షెడ్యూల్‌లపై నవీకరణలను అందుకుంటారు.

## 🎼 వీడియో సమర్పణ మార్గదర్శకాలు:
* వ్యవధి 5 నిమిషాలకు మించకూడదు.
* అన్నమయ్య సంకీర్తనలు మాత్రమే అనుమతించబడతాయి.
* ఒక శ్రుతి (పిచ్) వాయిద్యం మాత్రమే ఉపయోగించబడాలి.
* వీడియో ఎడిటింగ్ అనుమతించబడదు - మీరు పాటను ఎడిటింగ్ లేకుండా అలాగే అప్‌లోడ్ చేయాలి

## 🏆 ఎంపిక ప్రక్రియ మరియు నిబంధనలు:
* అన్ని ఎంట్రీల నుండి, ఒక కేటగిరీకి 3 మంది ఫైనలిస్టులు మాత్రమే ఎంపిక చేయబడతారు - మొత్తం 9 మంది ఫైనలిస్టులు.
* వీరిలో, ఒక కేటగిరీకి ఒక బంగారు పతక విజేత (మొత్తం 3) ఎంపిక చేయబడతారు.
* ఫైనలిస్టులు చివరి రౌండ్ కోసం వారి స్వంత ఖర్చుతో ప్రయాణించాలి (వర్తిస్తే).
* చివరి రౌండ్‌లో, ప్రతి ఫైనలిస్టుకు 6 అన్నమాచార్య సంకీర్తనల జాబితా ఇవ్వబడుతుంది:
* పాల్గొనేవారు ఎంచుకుని పాడాల్సిన 1 పాట,
* పాల్గొనేవారు పాడటానికి 1 పాటను న్యాయనిర్ణేతలు ఎంపిక చేస్తారు

భక్తి, సంప్రదాయం మరియు ఐక్యత యొక్క ప్రపంచ కోరస్‌లో మీ గొంతు భాగం కావాలి.
🎤 తందనానా అహి తందనానా పురే!

**— అన్నమాచార్య భావన వాహిని**
**— తానా**



ॐ नमो नारायणाय

In connection with

## 617

## Annamacharya Jayanthi



**ANNAMACHARYA BHAVANA VAHINI (ABV),**
**ETV LIFE SPIRITUAL,**
**TANA**

Jointly Launch

# "TANDANANA"

**Annamacharya International Music Competition 2025**

## Register before 31st October 2025

@

## www.annamayya.org

## Grand Finale on 20th Dec 2025 @ ABV, Hyderabad

**Dr. Nandakumar**
Managing Trustee

**Padmasri Awardee**
**Dr. Shobha Raju**
Founder & President

**Sri. P. P. Raj**
Chairman

Execution Partner:
Event Needz®

tandanana.abv@gmail.com

+91 9848024042
+91 9100009770

**Eradication of Thought Pollution with Divine Music**

# చార్లెట్‌లో ఘనంగా తానా 5కె రన్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21వ తేదీన ఛార్లెట్ కాంకర్డ్‌లోని ఫ్రాంక్లిస్కే పార్క్‌లో జరిగిన 5 కె రన్ కార్యక్రమానికి కమ్యూనిటీ నుంచి మంచి స్పందన వచ్చింది. తానా నాయకులతో పాటు పలువురు తెలుగువారు కుటుంబంతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని తానా వారు మంచి ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. సుమారు 300 మంది ఎన్నారైలు, చార్లెట్ నుండి 5కె రన్/వాక్‌లో పాల్గొన్నారు.




తానా టీమ్ స్క్వేర్ నిధుల సేకరణకోసం ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్‌లోని తానా నాయకులు నిర్వహించారు. అన్ని వయస్సులవారు ఇందులో పాల్గొన్నారు. పాల్గొన్నవారందరికీ ఉచిత టీ-షర్టులు, పిల్లలకు నగదు బహుమతులు అందించారు. ఎలిమెంటరీ/మిడిల్/హైస్కూల్‌కు చెందిన బాలబాలికలు ఇందులో పాల్గొన్నారు విజేతలుగా నిలిచినవారికి బహుమతులను అందించారు. వచ్చినవారికి రుచికర మైన దక్షిణ భారత అల్పాహారం అందించారు.

డైనమిక్ యాంకర్, సర్టిఫైడ్ యోగా ఇన్‌స్ట్రక్టర్ సౌమ్యశ్రీ తలంకి ఇందులో పాల్గొని అందరినీ ఉత్సాహ పరిచారు. సర్టిఫైడ్ జుంబా ఇన్‌స్ట్రక్టర్ మౌనిక కవలి, తన హై-ఎనర్జీ జుంబాతో ఈ కార్యక్రమానికి మరింత జోష్ తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి మార్గదర్శకులుగా మారథాన్ రన్నర్, తానా కమ్యూనిటీ సర్వీస్ అవార్డు గ్రహీత అయిన నవీన్ అప్పలనేని వ్యవహరించారు. ఆయన అంకితభావం, నాయకత్వం అందరికీ మార్గదర్శనంగా నిలిచింది.








తానా అప్పలాచియాన్ ప్రాంతీయ ప్రతినిధి రవి వడ్లమూడి (నాని), తానా స్పెషల్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్ నాగ మల్లేశ్వర పంచుమర్తి, తానా టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, తానా ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, తానా హెల్త్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ మాధురి ఏలూరి, తానా రైతుకోసం చైర్ రమణ అన్నే, పట్టాభి కంఠంనేని తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. రన్ తర్వాత జరిగిన సమావేశంలో తానా నాయకులు మాట్లాడారు. తానా టీమ్ స్క్వేర్ ద్వారా తానా చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ, వాలంటీర్లకు, స్పాన్సర్లకు తానా నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ❀








# న్యూజెర్సీలో తానా గ్రేస్ ఫౌండేషన్ 5కె రన్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు గ్రేస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కమ్యూనిటీ 5కె రన్ విజయవంతంగా జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు, తానా బృందం మరియు గ్రేస్ ఫౌండేషన్ బృందం క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించడం, ప్రమాదాన్ని తగ్గించే చర్యలు వంటి అంశాలపై సంక్షిప్త అవగాహన సెషన్ నిర్వహించారు. పాల్గొన్నవారు స్మిత్ ఫీల్డ్ క్రికెట్ పార్క్‌లో చేరి ఆహ్లాదకరమైన వాతావరణంలో 5కె రన్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు జీవనశైలిలో మార్పులు ఎలా చేసుకోవాలన్న విషయంపై అందరూ తమ ఆలోచనలు పంచుకున్నారు.



ఈ కార్యక్రమాన్ని గ్రేస్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గంగాధర్ సుంకర మరియు తానా రీజినల్ కో ఆర్డినేటర్ సుధీర్ చంద్ నరేపలుపు సమన్వయం చేశారు. న్యూజెర్సీ పరిసర ప్రాంతాల నుంచి అనేకమంది పాల్గొన్నారు. వారితో పాటు యూత్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, మాజీ తానా ఫౌండేషన్ కార్యదర్శి విద్య గారపాటి, దశరథ్, రామకృష్ణ వాసిరెడ్డి తదితరులు హాజరయ్యారు.



కార్యక్రమాన్ని సమన్వయం చేసి పాల్గొన్న అందరినీ తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, కోశాధికారి రాజా కసుకుర్తి హృదయపూర్వకంగా అభినందించారు.



# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN


Aerospace


Automative


Medical



Industraial Automation

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com

# అట్లాంటాలో తానా హైక్ అండ్ కనెక్ట్ కార్యక్రమం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) గ్రేటర్ అట్లాంటాలోని చార్లెస్టన్ పార్క్, లేక్ లేనియర్ కమ్మింగ్‌లో నిర్వహించిన తానా హైక్ అండ్ కనెక్ట్ కార్యక్రమం అద్భుతమైన విజయం సాధించింది. లేక్ లేనియర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో తానా సభ్యులు ఉల్లాసంగా ఉత్సాహంతో పాల్గొన్నారు. దాదాపు 200 మందికి పైగా సభ్యులు నాలుగు మైళ్ల హైక్ కార్యక్రమంలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకున్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్యం, స్నేహం, ఐక్యత అనే నిజమైన తానా స్ఫూర్తిని ప్రదర్శించింది. హైక్ తర్వాత, అందరూ రుచికరమైన భారతీయ అల్పాహారం, తాజా డోనట్స్, వేడి కాఫీని ఆస్వాదించారు. కుటుంబాలు, స్నేహితులు కలుసుకోవడానికి, సరదాగా గడపడానికి వెచ్చని, సంతోషకరమైన వాతావరణాన్ని ఈ కార్యక్రమం కలిగించింది. చెట్ల నీడలో, ప్రశాంతమైన గాలి, సరస్సు దృశ్యాలతో కూడిన సుందరమైన చార్లెస్టన్ పార్క్ ట్రాక్‌లు అన్ని వయసుల వారికి నచ్చాయి. కుటుంబసభ్యులు, పిల్లలు, స్నేహితులు పక్కపక్కనే నడుస్తూ, అద్భుతమైన జ్ఞాపకాలు, కొత్త స్నేహాలను ఈ కార్యక్రమం ద్వారా పొందారు.

ఈ చిరస్మరణీయ కార్యక్రమాన్ని తానా ప్రాంతీయ ప్రతినిధులు శేఖర్ కొల్లు, మధుకర్ యార్లగడ్డ విజయవంతంగా నిర్వహించారు. వీరికి తానా అట్లాంటా నాయకులు శ్రీనివాస్ లావు, అంజయ్య చౌదరి లావు, భరత్ మద్దినేని, సునీల్ దేవరపల్లి, రాజేష్ జంపాల, ఉప్పు శ్రీనివాస్, సోహిని అయినాల, మాలతి నాగభైరవ, ఆర్తిక అన్నే, పూలాని జాస్తి, వినయ్ మద్దినేని, కోటేశ్వర రావు కందిమళ్ల, యశ్వంత్ జొన్నలగడ్డ, నరేన్ నల్లూరి తదితరులు మద్దతును ప్రోత్సాహాన్ని అందించారు. హైకింగ్ మార్గాన్ని ప్లాన్ చేసిన రాజేష్ జంపాలకి, అలాగే అందరికీ సురక్షితమైన, ఆనందదాయకమైన అనుభవాన్ని అందించేలా మార్గదర్శకత్వం చేసిన యశ్వంత్ జొన్నలగడ్డకి ప్రత్యేక అభినందనలను తానా నాయకులు తెలియజేశారు. సెటప్, లాజిస్టిక్స్, సమన్వయానికి అద్భుతమైన










సహాయం అందించిన అంకితభావం గల వాలంటీర్లు ఫణి జమ్ముల, చైతన్య కోరపాటి, పవన్, శివ నాగతోట తది తరులకు కూడా నిర్వాహకులు ధన్య వాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి లైసెన్స్డ్ ఫైనాన్షియల్ మార్ట్‌గేజ్ ప్రొఫెషనల్ సాయిబాబు మద్దినేని స్పాన్సర్‌గా వ్యవ హరించారు. అంజయ్య చౌదరి లావు, ఇతర తానా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.



# హుషారుగా తానా మిడ్ అట్లాంటిక్ లేడీస్ నైట్

ఫిలడెల్ఫియాలో తానా మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 18న పెన్సిల్వేనియాలోని గ్లెన్మూర్‌లోని గ్రిఫిత్ హాల్లో నిర్వహించిన దీపావళి లేడీస్ నైట్ 2025 కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన వచ్చింది. సెలబ్రిటీలు లేకుండా మహిళలే ముఖ్య అతిథులుగా, మహిళలే స్వయంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి దాదాపు 300మందికి పైగా హాజరై ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఎప్పుడూ పనుల ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు ఈ కార్యక్రమం రిలీఫ్ ఇవ్వడంతోపాటు కొత్త శక్తిని ఇచ్చేలా ఉందని వచ్చినవారు చెప్పడం విశేషం. ఇంతమంది రావడం తానా సంస్థ నిర్వహించే లేడీస్ నైట్ కార్యక్రమానికి మహిళల్లో ఉన్న ఆసక్తిని తెలియజేసింది.

ఈ వేడుకలో ఉల్లాసభరితమైన సంగీతం, డీజే, కళ్లు చెదిరే నృత్య ప్రదర్శనలు, సరదా ఆటలు, స్టైలిష్ ఫ్యాషన్ షోలువంటి అనేక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలతోపాటు ర్యాంప్ వాక్ ప్రదర్శనలు హైలైట్గా నిలిచాయి. హాజరైన ప్రతి ఒక్కరికీ ఇది మరచిపోలేని ఆనందకరమైన కార్యక్రమంగా నిలిచింది. శ్వేత కొమ్మోజి తన అద్భుతమైన యాంకరింగ్‌తో అతిథులను అలరించారు. గాయని శ్రావణి చిట్టా అద్భుతమైన పాటలతో మంత్రముగ్ధులను చేసింది.

తానా మిడ్-అట్లాంటిక్ ఉమెన్స్ కోఆర్డినేటర్ సరోజ పావులూరి, ఆమె టీమ్ ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించింది. భవాని క్రోతపల్లి, మైత్రి రెడ్డి నూకల, బిందు లంక, మనీషా మేక, రమ్య మాలెంపాటి, రవీణ తుమ్మల, దీప్తి కోక, భవాని మామిడి, నీలిమ వొలెట్టి తదితరులు ఈ వేడుక విజయవంతానికి శ్రమించారు. ప్రతి సంవత్సరం తానా ఆధ్వర్యంలో మార్చిలో విమెన్స్ డే, అక్టోబర్‌లో లేడీస్ నైట్ జరుపుకోవాలని ఆకాంక్షించారు. తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మార్గదర్శకత్వంలో ఈ వేడుకలు జరిగాయి. నమస్తే ఇండియా రెస్టారెంట్ విందు భోజనాలు, స్వర్ణ జ్యువెలర్స్ తదితర స్పాన్సర్లు అందించిన సహాయానికి ఈ సందర్భంగా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, సతీష్ తుమ్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహక బృందం కృషిని, సమర్థవంతమైన నిర్వహణను ప్రశంసించారు.






మంచి సంగీతం, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో సహకరించిన తానా మిడ్-అట్లాంటిక్ కోర్ టీమ్‌కు చెందిన సునీల్ కోగంటి, గోపి వాగ్వాల, మోహన్ మల్ల, కృష్ణ నందమూరి, సురేష్ యలమంచి, శ్రీకాంత్ గుడూరు, ప్రసాద్ క్రోతపల్లి, చలం పావులూరి, నాగరాజు చింతం, రంజిత్ కోమటి, రవి తేజ ముత్తులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.












# సందడిగా తానా మిడ్ అట్లాంటిక్ వనభోజనాలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీమ్ ఆధ్వర్యంలో పెన్సిల్వేనియాలోని కాలేజ్ విల్లేలో సెప్టెంబర్ 20, 2025న నిర్వహించిన 15వ వార్షిక వనభోజనాలు సందడిగా సాగింది. వచ్చిన వారంతా ఉల్లాసంగా, సంతోషంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆత్మీయంగా ఒకరినొకరు కబుర్లు చెప్పుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 1,800 మందికి పైగా హాజరయ్యారు. ఈ వేడుక తెలుగు సంస్కృతి, వంటకాలు, మరియు కమ్యూనిటీ స్ఫూర్తిని చాటి చెప్పింది.

కార్యక్రమంలో తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రెజెంటేటివ్ ఫణి కంతేటి, బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, న్యూయార్క్ రీజినల్ రిప్రజెంటేటివ్ శ్రీనివాస్ భర్తవరపు, కమ్యూనిటీ నాయకులు సతీష్ తుమ్మల పాల్గొని ఈ కార్యక్రమం అందరిమధ్య అనుబంధాలను పెంచేలా సాగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ఫుడ్ డోనర్లకు, ఇతర స్పాన్సర్లకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. మణి కిచెన్స్, క్రాస్ రోడ్స్, నమస్తే ఇండియా, డెక్కన్ ఫ్లేవర్స్, మహక్ష, హెచ్‌బికె నోరిస్‌టౌన్, సదరన్ స్పైస్, ఫుల్టా నోరిస్‌టౌన్, నల్లాన్, కిన్నెర, సాత్, సంగం, దోస్తీ బండి, అర్బన్‌స్కూప్, కోకోరకో, వెల్త్ గార్డ్, ఎక్స్‌పీరియర్ ఫైనాన్షియల్ గ్రూప్, చుగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆస్పైరింగ్ ఈగల్స్, రియల్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ విఆర్ ఎ రియల్టర్, ఇంజామురి స్వామి రియల్టర్, టెస్లా రియల్టీ గ్రూప్, ఎవర్‌స్టెడ్ ఫైనాన్షియల్ హెల్త్ ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేశాయి. వారి ఉదారత మరియు మద్దతు ఈ కార్యక్రమం విజయానికి ఎంతో సహాయపడ్డాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని మధురమైన కార్యక్రమంగా మలచడానికి స్వచ్ఛంద కార్యకర్తల బృందం తెర వెనుక అవిశ్రాంతంగా పనిచేసింది. ఈ బృందంలో సునీల్ కోగంటి, కోటిబాబు యాగంటి, రాజు గుండాల, ప్రసాద్ క్రోతపల్లి, గోపి వాగ్వల, ప్రసాద్ కస్తూరి, చలం పావులూరి, విశ్వనాథ్ కోగంటి, రంజిత్ మామిడి, కృష్ణ నందమూరి, సురేష్ యలమంచి, నాయుడమ్మ యలవర్తి, రంజిత్ కోమటి, శ్రీని కోట, వెంకట్ ముప్పు,










శ్రీనివాస్ అబ్బూరి, శ్రీధర్ సదినేని, రాధ ముల్పూరి, సంతోష్ రౌతు, జాన్, రవి ఇంద్రగంటి, పవన్ నడిరపల్లి మరియు శ్రీకాంత్ గూడూరు ఉన్నారు. మహిళా బృందం రాబోయే తానా దీపావళి లేడీస్ నైట్ గురించి వివరించింది. ఈ బృందంలో సరోజ పావులూరి, దీప్తి కోకా, మైత్రి నూకాల, భవానీ క్రోతపల్లి కూడా ఉన్నారు.

ముగింపు కార్యక్రమంలో ఇటీవల నిర్వహించిన చెస్ పోటీల విజేతలకు ట్రోఫీలను, మరియు స్వచ్ఛంద సేవకులకు వారి అవిశ్రాంత కృషిని గౌరవిస్తూ సర్టిఫికేట్ లను సతీష్ తుమ్మల, ఫణి కంతేటి, సునీల్ కొగంటి, వెంకట్ సింగు, శ్రీనివాస్ భర్తవరపు, దిలీప్ ఎం., ప్రసాద్ కోయి అందజేశారు.

తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, టోర్నమెంట్ డైరెక్టర్ జోషువా ఆండర్సన్ అసాధారణ నాయకత్వానికి గుర్తింపుగా ఒక అవార్డును ఆయనకు అందజేశారు. వనభోజనాలు కార్యక్రమం గొప్ప విజయవంతం కావ డానికి మరియు తానా లక్ష్యం అయిన తెలుగు సంస్కృతిని ఉత్తర అమెరికాలో పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి దోహదపడిన అందరికీ ఆయన హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు.











# మిన్నియాపోలిస్‌లో తానా ఫుడ్ డొనేషన్ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రెసిడెంట్ నరేన్ కొడాలి, వైస్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీని లావు ప్రోత్సాహంతో, తానా నార్త్ సెంట్రల్ టీమ్ ఆర్ వి పి రామ్ వంకిన ఆధ్వర్యంలో మిన్నియాపోలిస్, మిన్నెసొటాలో ఫీడ్ మై స్టార్వింగ్ చిల్డ్రన్ (ఎఫ్‌ఎంఎస్‌సి) సెంటర్‌లో ఫుడ్ ప్యాకింగ్ చేసి పిల్లలకు ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 వాలంటీర్స్ పాల్గొన్నారు. ఐదున్నర లక్షల విలువైన 21,384 ఫుడ్ ప్యాకెట్లను తానా నాయకులు అందించారు. కార్యక్రమంలో ఆరేళ్ల వయసు వున్న చిన్నపిల్లలు కూడా పాల్గొనడం ఆకట్టుకుంది. తానా టీం ప్యాక్ చేసిన ఈ పోషకమైన ఈ ఆహరం పలు దేశాలలో అవసరమైన చిన్నారులకు ఆకలి లేకుండా చేస్తుంది.

ఈ సందర్భంగా ఎఫ్‌ఎంఎస్‌సి నిర్వాహకులు మాట్లాడుతూ, తానా కమ్యూనిటీకి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా అవసరమైన పిల్లలకు పోషకమైన ఆహరం పంపిణీ చేసేందుకు తమ వంతు సహకారం పలు సందర్భాల్లో అందిస్తున్నందుకు వారు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తానా ప్రెసిడెంట్ నరేన్ కొడాలి ఈ సందర్భంగా ఇచ్చిన సందేశంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను అమెరికాలో పలు రాష్ట్రాలలో నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తానా నార్త్ సెంట్రల్ టీంను, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచిన తానా ప్రతినిధి రామ్ వంకినకు ఎఫ్‌ఎంఎస్‌సి అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి తానా నార్త్ సెంట్రల్ వలంటీర్స్ వెంకట్ జువ్వ, వేదవ్యాస్ అర్వపల్లి, జయరాం నల్లమోతు, అజయ్ తాళ్లూరి, రామకృష్ణ అన్నే, సురేష్ బొర్రా, కోటేశ్వరరావు పాలడుగు, అనిల్ పోతకమూరి, చంద్ర చెన్నుపాటి, మధు గొడుగుచింత, పూర్ణ గుర్రం, విజయ ముత్యల, ఇందు నల్లమోతు, అంజనీ పోతకమూరి, శ్రేయ చెన్నుపాటి, పుష్ప బొర్రా, వంశి కొల్లా, ప్రదీప్ కోగంటి, బాబ్జి చెన్నుపాటి, శ్రీనివాస్ కన్నెగంటి, శ్రీకృష్ణ గార్లపాటి, పవన్ యార్లగడ్డ, రాజేష్ రెడ్డి, నాగ్ బొల్లు, శ్రీధర్ కడియాల, వెంకట్ ఉయ్యూరు, కొండయ్య నారా తదితరులు ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లందరికీ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.







FEED MY
STARVING
CHILDREN


Fundraising Partners
Boxes: 99
Meals: 21,384
Kids fed a daily meal for a year: 58
Telugu Association of North America
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org



❖ జి.కె. విశ్వనాథరాజు

# వర్ణ మాంత్రికుడు వడ్డాది పాపయ్య



***ఇంద్రధనుస్సులోని సప్తవర్ణాల సంగమం ఆయన చిత్రం. రంగులన్నీ కలబోసిన ఓ అద్భుత ప్రపంచాన్ని, తనదైన ఓ మనోహర వర్ణచిత్రాన్ని ఆవిష్కరించిన చిత్రకళా తపస్వి. రంగులకే రారాజు ఆయన. వర్ణ మిశ్రమంలో తనదైన ప్రత్యేకత, మరెవ్వరూ అనుకరింప వీలుకాని రంగుల పద్మవ్యూహం. ఆయన చిత్రణ చూపరుల మనస్సుని రాగరంజితం చేస్తుంది. తెలుగుబొమ్మ గొప్పదనాన్ని, ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన రంగుల రేడు వడ్డాది పాపయ్య.***

రంగుల రారాజు, వపా అనే పేర్లతో ప్రశస్తిగాంచిన చిత్రకారుడి పూర్తి పేరు వడ్డాది పాపయ్య. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో ఒక సామాన్య కుటుంబంలో సెప్టెంబర్ 10, 1921న మహాలక్ష్మి, రామమూర్తి దంపతులకు జన్మించారు.

వడ్డాది పాపయ్య తన ఐదవ ఏటనే చిత్రకళ ఆరంగ్రేటం చేసారు. ఆయన తండ్రి చిత్రకళా ఉపాధ్యాయుడు కావడంతో చిత్రకళలో ఓనమాలు తండ్రి వద్దనే నేర్చి, ఆయన బొమ్మలు గీచే పద్ధతిని పరిశీలించి అతి చిన్నవయసులోనే ఇంటిలో ఉన్న రవివర్మ గీచిన 'కోదండరామ' చిత్రం ప్రేరణగా తీసుకుని హనుమంతుని చిత్రాన్ని గీసారు పాపయ్య.



పాపయ్య చిత్రాలను తొలి నాళ్లలో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు తన పత్రికలలో ప్రచురించి, ప్రోత్సహించారు. ఆ తరువాత రేరాణి, మంజూష, అభిసారిక, ఆంధ్రపత్రిక, భారతి, ఆంధ్ర జ్యోతి, యువ, చందమామ, బాలి, జ్యోతి, స్వాతి వార, మాస పత్రికల్లో వపా వర్ణ, రేఖాచిత్రాలు, కార్టూన్లు గీయటం ప్రారంభించారు. వపా తన కుంచెతో చందమామ పిల్లల మాసపత్రికను దాదాపు అర్ధశతాబ్దం పాటు తీర్చిదిద్దారు. అప్పటిలో చందమామ వివిధ భాషలలో ప్రచురితమయ్యేది. ఆ విధంగా పాపయ్య చిత్రాలు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి.

దీపావళి ప్రత్యేక సంచికలు వడ్డాది పాపయ్య వర్ణ చిత్రాలతో పాఠకుల మనసులను దోచుకునేవి. ముఖ చిత్రాలు చూసి వార, మాసపత్రికలు కొనేలా చేసిన చిత్రకారుడు ఆయన. చందమామలో ఆయన మూడు దశాబ్దాల పాటు క్రమం తప్పకుండా ఐదువందలకు పైగా ముఖచిత్రాలు గీచారు. ఆయన జీవించి ఉన్నంత కాలం మరొకరు ఆ పత్రిక ముఖ చిత్రం గీయలేదు. నవ్వులు పువ్వులు, వాణి, ఆనందవాణి, యువ, ఆంధ్ర జ్యోతి తదితర పత్రికల్లో వపా వందల కార్టూన్లు తనదైన శైలిలో వేశారు. ప్రాచీన సాహిత్యాన్ని ఆకళింపు చేసుకొని తన కుంచెకు సాహితీ సౌరభాలు అద్ది చిత్రాలను చిత్రించిన ప్రత్యేక చిత్రకారుడు ఆయన. వపా కార్టూన్లు, రేఖా చిత్రాలు గీయడమే కాదు, కొన్ని కథలూ రాసారు. చందమామలో కొడవటిగంటి కుటుంబరావు మొదలుపెట్టిన 'దేవీ భాగవతం'

కథలను పూర్తిచేసింది ఆయనే. పౌరాణిక సీరియల్ 'విష్ణుకథ' కూడా ఆయనే రాసారు. ఆయన రంగుల చిత్రాలు ఒక అద్భుత ప్రపంచాన్ని పాఠకుల మదిలో ఆవిష్కరించేవి. పౌరాణిక, జాన పద ఘట్టాలకు రూపాలనిచ్చి, వాటికి జీవం పోసిన చిత్రబ్రహ్మ తన చిత్రాల ద్వారా ఎందరో అభిమానులను సంపాదించు కున్నారు.

1940వ దశకంలో పిల్లల్ని ఆకట్టుకోవడానికి ఆయన 'బాల' పత్రికలో తమాషా అయిన బొమ్మలు ఎన్నో వేశారు. బొమ్మను మామూలుగా చూస్తే ఒక రూపం, తిరగవేసి చూస్తే మరొక రూపం కనిపించేవి. సాధారణంగా చిత్ర కారులు మోడల్స్ లేదా వారి నమూనాలనో చూస్తూ చిత్రాలు గీస్తుంటారు. కాని పాపయ్య మాత్రం తన ఆలోచనల రూపా లనే చిత్రాలుగా చిత్రించేవారు. ఆయన ఎక్కువగా స్త్రీలకు సంబంధించిన చిత్రాలే గీసారు. అనభ్యతకు తావులేకుండా అమలిన శృంగారం తన చిత్రాల్లో చూపించారు.





తన చిత్రాలతో తెలుగు సంస్కృతిని, ఇతిహాసాలు, పురాణాలు, కాలాలు, రాగాలు, నక్షత్రాలు, గ్రహాలు, నదులు, పౌర్ణమిలు, కావ్యనాయకులు, పురాణ పురుషులు, పండుగలు, ఆచారవ్యవహారాల్ని తన కళాచాతుర్యంతో కమనీయ దృశ్యకావ్యాలుగా మలచి కళాభిమానుల్ని రంగుల లోకంలో విహరింపజేసిన మహోన్నత చిత్రకారుడు వడ్డాది పాపయ్య. ఆయన రంగుల మిశ్రమం ప్రత్యేకంగా ఉంటుంది. ఎప్పుడూ మనం చూసే రంగులే అయినా, ఆకర్షణగా ఉండేవి. ఆయన దేశవాళీ రంగులే వాడి పేరు పొందారు. పౌరాణిక చిత్రాలను నీటి రంగులతో చిత్రించేవారు. ప్రపంచంలో నక్షత్రాలకు సంబం ధించిన చిత్రాలను గీసిన ఒకే ఒక చిత్రకారుడు పాపయ్య. 27 నక్షత్రాలకు చక్కని రూపు కల్పిం చడంతోపాటు వాటి లక్షణాలను అంతర్లీనంగా చాటి చెప్పారు. రామాయణం, భారతం, భాగ వతం, హనుమాన్, శివపురాణం తదితర కథలకు తనదైన శైలిలో వర్ణచిత్రాలు సహజ సుందరంగా చిత్రించారు. చిత్రకళా ప్రపం చంలో వపా చిత్రించని అంశం లేదంటే అతిశయోక్తికాదు.

ఆయన గీసిన చిత్రాల క్రింద 'వ.పా.' అనే పొడి అక్షరాల సంతకం పెట్టేవారు. వీరి బొమ్మలకు గల మరొక కుంచె గుర్తు '0|0' ఉండడం. దీని గురించి ఆయన చెప్పిన భాష్యం, 'గతం శూన్యం, వర్త మానం శూన్యం, భవిష్యత్తులో నిలుచున్నానని.' అది ఆయన 'లోగో'గా తన చిత్రాలలో ఉప యోగించేవారు. ఆయన ప్రపంచంలో 'లోగో' గలిగిన ఏకైక చిత్రకారుడు కావటం తెలుగువారికి గర్వకారణం.

వపా మిత్రుల బలవంతంపై ఖరగ్‌పూర్, శ్రీకాకుళంలలో చాలాకాలం కింద చిత్రకళా ప్రదర్శనలు నిర్వహించారు. వారిని సత్కరించడానికి ఆంధ్రవిజ్ఞాన సమితి 'సంక్రాంతి' పర్వదినం పురస్కరించుకొని వపా









చిత్రకళా ప్రదర్శన తొలిసారి నిర్వహించింది. ఈ సందర్భంగా అప్పటికప్పుడు ఇరవై వర్ణచిత్రాలు సృష్టించి ప్రదర్శించారు.

చిత్రకారునిగా ఎంత గొప్ప వారో, వ్యక్తిగా అంత నిరాడంబరంగా, ప్రచారార్భాటాలకు దూరంగా ఉండి ఇంట్లో కూడా ముభావంగా తన పని చేసుకునే వారు. వపా చిత్రాలు తెలిసినంతగా ఆయన జీవిత విశేషాలు ప్రజలకు తెలియవు. ఆ చిత్రకారుడిని గురించి సుంకర చలపతి రావు, సి.పి. బ్రౌన్ అకాడమీ వారి పుణ్యమా అని ఒక గ్రంథమే రాయడం, తెలుగుజాతి రత్నాలు పరంపరలో అది వెలువడటం ఎంతో సంతోషదాయకమైన విషయం. వడ్డాది పాపయ్య శత వసంతాల ప్రత్యేక సంచిక 'వపాకు వందనం' 2021లో విశాఖపట్నం చిత్రకళా పరిషత్‌వారు ఆవిష్కరించారు. గత ముప్పై సంవత్సరాలుగా విశాఖ నగరంలో చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో పాపయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి.

తెలుగు చిత్రకళకు జాతీయస్థాయి కీర్తి తెచ్చిన అమర చిత్రకారుడు వడ్డాది పాపయ్య (వపా). ఆయన కాలధర్మం చెంది మూడు దశాబ్దాలు దాటినా, నేటికీ ఆయన కళా ప్రతిభ మసకబారలేదు. ఎందరో ఔత్సాహికులకు ఆయన చిత్రాలు స్ఫూర్తినిస్తున్నాయి. భౌతికంగా వపా నేడు మన మధ్య లేకపోయినా ఆయన సృష్టించిన వేలాది చిత్రకళారూపాలు మన హృదయాలలో ఎప్పటికీ సజీవంగా ఉంటాయి.

# గానసరస్వతి మిగిల్చిన 'అమృత' గీతాలు

* కె. రామచంద్రారెడ్డి



తను ఎప్పుడో పాడిన పాటలు మనకి మిగిల్చి, అక్టోబర్ 15న తన తొంభైయేడేళ్ల భౌతిక శరీరాన్ని విడిచి 'తన పాటకు అడ్డు చెప్పని' గంధర్వ లోకాలకు తరలి వెళ్లిపోయారు, గొప్ప గాయని రావు బాలసరస్వతీదేవి. 'చేతులారంగ శివుని పూజింపడేని' పోతన పద్యం, 'పరమపురుష పరంధామా' వంటి పాటలతో 'ఆరేళ్ల సరస్వతి' హెచ్.ఎం.వి. మైనం రికార్డుతో పాటల ప్రయాణం మొదలు పెట్టారు రావు బాలసరస్వతి.

1958 వరకూ సినిమాలు, రేడియో, ప్రైవేటు రికార్డులు కలిపి సుమారు రెండు వేల పాటలు నాలుగైదు భాషలలో పాడారు రావు బాలసరస్వతి. ఆ తర్వాత కౌటుంబిక ఉక్కు పంజరంలో ఆమె చిక్కుకున్నారు. దాదాపు రెండు దశాబ్దాల ఆ గృహపంజరంలో ఆమె పూర్తిగా మూగ గానమో, ఏకాంత గానమో మాత్రమే చేసి వుంటారు. 1974లో భర్త మరణం తర్వాత ఒకటీ అరా పాడారు కానీ తన తొలి గానకాలంలో ఆమె పాడిన అనేక భక్తి, లలిత, ప్రేమ, విరహ, జావళీ, జోల పాటలు ఎప్పటికీ 'గుర్తుంచుకునే' తెలుగువారి చెవుల్లో మోగుతూనే వుంటాయి.

ఆమెకు తల్లితండ్రులు పెట్టిన పేరు సరస్వతి. సరస్వతి చదువుల వేలుపు, వాగ్దేవి అంటే మాటల వేలుపే కాదు పాటల వేలుపు కూడా, అందుకే ఆమె చేతిలో వీణ కూడా వుంటుంది. మన సరస్వతి 1936లో వచ్చిన బాలయోగిని తమిళ సినిమాలో టైటిల్ పాత్రలో నటించింది. ఆ తర్వాత ఆమె పేరు బాల సరస్వతి అయింది. కానీ 'గాన యోగిని'గా చివరికంటా బ్రతికారని ఆమె వీడియో ఇంటర్వ్యూలు చెప్తున్నాయి. 1944లో తన పెళ్లి తర్వాత మెల్లగా తన గొంతు నొక్కు తున్న గడ్డుకాలాన్ని ఆమె తరచూ తలచుకుని మూగగా విలపించినా ఆ పెళ్లి తన ఇష్ట ప్రకారమే అయినందువల్ల, తనకే మళ్లా మానవజన్మ వుంటే పెళ్లి చేసుకోనని గాయనిగానే పుడతానని కూడా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ పెళ్లి ఆమెకిచ్చిన విషాదాన్ని ఆమె నిరంతరం తలచుకుని కుమిలిపోలేదు అని నేను అనుకుంటాను. ఈ రకరకాల ఇంటర్వ్యూలు చేసేవాళ్లు వెళ్లి ఆమెని కలతపెడితే తలచుకున్న సందర్భాలే అయి



వుంటాయి. లేకపోతే ఆ వేలకేజీల బరువు తలనొప్పితో ఆమె మూడేళ్లు తక్కువ శతాయుష్కురాలు ఎలా అవగలరు. స్వల్పకాలం వున్నా, ఆ మరచిపోయిన బరువును లోకం తన సూడోజాలితో ఆమెని కలతపెట్టిన ఇంటర్వ్యూలు కూడా వున్నాయి. చిన్నతనం నుండి మొన్నటి వరకు ఆమె రూపాన్ని తెలిపే ఫోటోలు ఎన్నో మనం నిశితంగా పరిశీలిస్తే వాటన్నిటిలోనూ, కరుణ కురిపించే ఆమె వదనం మనని ఒక తల్లిని చూస్తున్న అనుభూతి కలిగించేలా వుంటుంది. జీవితం ఆమెకిచ్చిన అనుభవాల ద్వారా ఆమె ముళ్లకలలను విడిచి లోకంపట్ల దయ చూపుతున్న దేవతలా కనిపిస్తారు. ఆర్థిక జీవన స్థితిగతుల ఎత్తుపల్లాలలో తొణికిసలాడకుండా స్థిరంగా నిలవడం వల్ల ఆమెకబ్బిన గొప్ప గుణం అది.

ఆమె జీవితంలోని విషాదాన్ని కాకుండా ఆమె గానం చేసిన అమృతనాదాన్ని కదా మనం తలచుకోవలసింది. ఆమె గొంతు సుతిమెత్తనిది, కనకాంబరాల రేకలు తాకినట్టు, మృదువైన శిశువు చర్మాన్ని స్పృశించినట్టు చెవికి సోకుతుంది– 'హాయమ్మ హాయి మా పాపాయి' లాంటి జోలలలోనూ, 'నిండు పున్నమి పండు వెన్నెలలో', 'కూయంచు కూయకే... కూయకే కోయిలా', 'తలుపు తీయునంతలోనే తత్తరమది ఏలనోయి', 'చిలిపి చిలిపి నవ్వులతో పలుకరింతువిదేలనో', 'ఈ చల్లని రేయి తిరిగి రానే రాదు' వంటి లలిత గీతాలలో.

'అభిసారిక' అయిన నాయిక పాడే పాట 'నిండు పున్నమి పండు వెన్నెలలో...' ఈ గేయం మొదటి చరణంలో 'నీలినీలి ఆకసము నీడ నే కాలి సవ్వడి లేక రాబోతే దొంగతారలు తొంగిచూసెను చందమామ దారికాచెనురా' అని పలికేటపుడు నాయిక అభిసారికే అయినా ఆమె బేలతనాన్ని, దీనస్థితిని గాయని మెత్తని విరుపుతో రసజ్ఞుల మనసులు తాకేలా వినిపించారు.

ఆమెది ఒక ప్రత్యేకమైన వెల్వెట్ గొంతు. బాల్యం నుండి మెల్లగా గాయనిగా ఎదుగుతున్న దశలో మలుచుకున్న గొంతు. ఒక 'మెల్లని నది' పారుతున్నట్టు వుండే గొంతు. కర్ణాటక, హిందుస్తానీ, పాశ్చాత్య సంగీతాలను నేర్చుకోవడం వల్ల వాటిలో వున్న మృదురీతులను తనలో వొంచుకుని పలికించిన గొంతు.

'ఒకే ఒక్కసారి ఎగాదిగా చూసి లెక్కలేని ఊహలలో చిక్కుకుంది ప్రేయసి', 'చలిగాలి వీచింది తెలవారబోతుంది ఇకనైన ఇలు చేరవా ప్రియ', 'తెలుపవేలనే చిలుకా పలుకవేలనే బదులు పలుక వేలనే' వంటి గీతాలలో చిలిపిదనం ఆమె గొంతులో అంతే మెత్తగా పలుకుతుంది.

'నీల మోహనుడు నా కన్నులలో నిండిపోయెనే', 'రాలని పూలు కోసుకొని రమ్మని పంపితివీవే', 'ఎదురుగ నిలబడుదు ఓ ప్రభూ చేతులు జోడించి ఈ జీవితమిక నీదే నీవే నడిపింతువని', 'ఆలయమున వినబడునదిగో దేవాలయమున వినబడునదిగో' వంటి భక్తిగీతాలు వింటే ఒక విశాల ప్రశాంత ఆవరణంలో కూర్చున్నట్టుంటుంది.

'తానే మారేనా గుణమ్మే మారెనా', 'విరహానలంపు బాధ భరియింప లేదు రాధ' లాంటి విరహగీతాలలో



నేపథ్య గాయనిగా విశేషమైన పేరు, గుర్తింపు సంపాదించుకున్న రావు బాల సరస్వతి 1928 ఆగస్ట్ 29న జన్మించారు. బాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో తెలుగువారికి సుపరిచితం. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగా ఎంతో పేరు తెచ్చుకున్నారు. 'స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్లిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి, మంచి మనసుకు మంచి రోజులు' తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏ.పి. కోమల వంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు.

రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రులు విశాలాక్షి, కావేటి పార్థసారధి. ఆమె తండ్రి గాయకులు. వీణ, సితారు కూడా వాయించేవారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్లి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. అలానే మద్రాసులో పిచ్చుమణి అయ్యర్ దగ్గర ఆమె వీణ నేర్చుకున్నారు.

సి. పుల్లయ్య దర్శకత్వం వహించిన సతీ అనసూయలో రావు బాలసరస్వతి బాలనటిగా గంగ వేషం వేశారు. ఆకుల నరసింహారావు సంగీత దర్శకులు. బాల సరస్వతి సుమారు 12 సినిమాలలో బాలనటిగా నటించారు. 1943లో ప్లే బ్యాక్ కొత్తగా వచ్చింది. దానికి ముందు ఎవరి పాటలు వారే పాడుకునేవారు. ఆ సమయంలో భాగ్యలక్ష్మి సినిమాకు మొట్టమొదటగా ప్లే బ్యాక్ పాడారు బాల సరస్వతి.

కోలంక జమీందారీకి చెందిన రాజారావు ప్రద్యుమ్నకృష్ణ మహీపతి సూర్యారావు ఆమెను 1944లో వివాహమాడారు. జమీందారీ కట్టుబాట్ల వల్ల, నటిగా సినిమాల్లో పాల్గొనడం తగ్గించారు. రాను రాను సినీ నేపథ్యగాయనిగా ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకోవాల్సి వచ్చింది. ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ఎన్నో లలితగీతాలు ఆలపించారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ మొదలైన దక్షిణ భారత భాషల్లో సైతం ఎన్నో పాటలు పాడారు. 1974లో విజయనిర్మల దర్శకత్వం వహించిన సంఘం చెక్కిన శిల్పాలు చిత్రంలో పాడారు. అదే సమయంలో సి. నారాయణరెడ్డి రాసిన మీరా భజన్స్‌నూ గానం చేశారు.

అష్టపదులు, తరంగాలు, జావళీలు, తెలుగు మీరా భజనలు, లలితగీతాలను సాలూరి హనుమంతరావు, సాలూరి రాజేశ్వరరావు, రమేష్‌నాయుడు, బాలాంత్రపు రజనీకాంతరావు, పెండ్యాల నాగేశ్వరరావు మొదలైన ప్రముఖ సంగీతకర్తల నిర్దేశకత్వంలో ఆమె పాడగా, ఆకాశవాణిలో అవి ప్రసారమయ్యాయి. సాలూరి రాజేశ్వరరావుతో పాడిన ప్రైవేటు గీతాల ఆల్బమ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి.

రావు బాలసరస్వతికి ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు వచ్చాయి. రామినేని ఫౌండేషన్, అజో-విభో కందాళం ఫౌండేషన్, పాలగుమ్మి విశ్వనాథం స్మారక పురస్కారం ఇలా అనేక అవార్డులు లభించాయి.

రావు బాల సరస్వతి (97) అనారోగ్యంతో హైదరాబాద్ మణికొండలోని స్వగృహంలో అక్టోబర్ 15వ తేదీన తుదిశ్వాస విడిచారు.

ఆమె మాత్రమే పలికేంచే దిగులు స్ఫుటంగా ఆవరించు కుంటుంది.

'గోపాలకృష్ణుడు నల్లన గోవుల్ల పాలన్నీ తెల్లన', 'బంగారు పాపాయి బహుమతులు తేవాలి...' ఇలాంటి పాటల్ని ఆమె పాడిన తీరు వర్ణించుకోవాలంటే మొత్తం ఆమె పాడినవన్నీ ఏకరువు పెట్టాలి. అందుకు ఈ సంచిక సరిపోదు.

నాకు బాలసరస్వతిగారు పరిచయం లేదు. ఒక మీటింగ్‌లో వేదికమీద వున్న ఆమెను చూసాను అంతే. వింజమూరి అనసూయాదేవి, శీర్గాలి గోవింద రాజన్, బడే గులామలీ, మెహిదీహసన్, గులాం అలీ, జగ్జీత్ సింగ్, నుస్రత్ ఫతే ఆలీఖాన్, ఉస్తాద్ రషీద్ ఖాన్ ఇలా ఎంతోమంది గొప్ప గాయకులూ కళాకారులూ ఎవరినీ నే ప్రత్యక్షంగా చూడలేదు. అయినా వారి గానా మృతం మన మొబైల్ ఫోన్లలో, కంప్యూటర్లలో నిక్షిప్తమై వుండగా అదే మనకు గొప్ప నిధి. ఈ కల్లోలాధునిక ప్రపంచంలో మన మనసులను సాంత్వనపరిచే మధుర గానాలు అవి.





వాటిలో తప్పకుండ బాలసరస్వతి వుండి తీరతారు.

జైపూరీ ఘరానాకు చెందిన ఖయాల్ గాయని 'కేసర్‌బాయి కేర్కర్' (1892-1976) బ్రజ్ భాషలో భైరవి రాగంలో పాడిన 'జాత్ కహా హో' టుమ్రీని 'నాసా' సంస్థ 12 అంగుళాల బంగారుపూత పూసిన రాగి డిస్క్ మీద రికార్డ్ చేసి అంతరిక్షంలో 1977లో విడిచారు. ఆ సంస్థవారి ఎరుకమేరకు ఇండియా నుండి ఎంచుకున్న గొప్పగొంతు కేసర్‌బాయి. అలాగే ఇతర దేశాల గాయకు లవి కూడా చేసారు. ఏదైనా గ్రహాంతర మేధస్సు ఈ డిస్క్‌లను విని భూగ్రహపు నాదపరమైన విషయాలను గ్రహిస్తాయని వారి ఉద్దేశ్యమట.

తెలుగు నుంచి అటువంటి ఒక గొంతును ఎంచా లంటే కచ్చితంగా అది బాలసరస్వతి గారిదే అయి తీరుతుంది. ఆ గానమాధుర్యాన్ని ఎలాగూ మన జీవిత కాలం గుర్తు పెట్టుకుంటాం. యూట్యూబ్‌లో వున్నవి ఎలాగూ వుంటాయి. కొన్ని కాలగర్భంలో కలిసిపోయి వుంటాయి. ఇంకొన్ని మనకి తన ఆర్చీవ్స్ ద్వారా పరుచూరి శ్రీనివాస్ (జర్మనీ)గారు ఎలాగూ వినిపిస్తారు. వి.ఏ.కే. రంగారావుగారి దగ్గర వున్న ఆమె అపురూప రికార్డులు కూడా డిజిటైజ్ చేసుకుని మరిన్ని తరాలకి అందించుకోవాల్సిన అవసరం వుంది. ❊





* శ్రీ ఊహ




శ్రీ ఊహ ఇటీవలే విరివిగా కథలు రాస్తున్న రచయిత్రి. 'ఇసుక అద్దం', 'బల్యావ్' కథాసంపుటాలు ప్రచురించారు. తెలంగాణ ప్రభుత్వ రూరల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం. నివాసం హైదరాబాదు.

'స్టాప్! స్టాప్! ప్రెస్! ప్రెస్!' అని రోడ్డు మీద నుంచొని చేతులు అడ్డు పెడుతూ అరుస్తున్నాడు ప్రెస్ అంకుల్. తెల్లటి కుర్తా, కళ్లజోడు, ముఖం మీద ఉప్పొంగిన కంగారు. వెంటనే అతని ఫ్రెండ్ జానీ పరుగున వచ్చి గబుక్కున పక్కకి లాగేశాడు.

# ప్రెస్ అంకుల్-పద్మిని ప్రీమియర్



పెద్ద కొమ్ములున్న గేదె ఒకటి, రంకెలు వేసుకుంటూ ముందుకు దూసుకెళ్లింది. ఆ గేదె దూసుకెళ్లిన దుమ్ము ఇంకా గాల్లో తేలుతూనే ఉంది. అంకుల్ చెట్టు మొదలకి ఆనుకుని ఊపిరి పీలుస్తూ, ఆదిశగా చూసాడు. ఆ చూపులో భయమూ, నవ్వూ, తలదించుకున్న సిగ్గూ మిళితమై ఉన్నాయి.

"గేదెకేం తెలుస్తుందిరా నువ్వు ప్రెస్ అని? పక్కకు జరగకపోతే ఈపాటికి కుమ్మి పడేసేది. నీ చాదస్తం కాకపోతే ప్రతిసారీ ప్రెస్ కార్డు వాడతావా? సమయం సందర్భం ఉండక్కర్లా?' అంటూ చివాట్లు పెట్టాడు జానీ.

ప్రెస్ అంకుల్ ఆయన అసలు పేరు ఎవరికీ తెలీదు. తెలుసుకోవాలన్న అవసరమే రాలేదు. 'ప్రెస్ అంకుల్' అనే పేరు చాలు. ఆ పేరు వెనక ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక కారు కూడా ఉంది, పద్మిని ప్రీమియర్. ఎర్ర అక్షరాలతో 'PRESS' అని రాసిన నంబర్ ప్లేట్ ఆయన వృత్తికి సాక్ష్యంగా నిలిచినా, ఆ పద్మిని ప్రీమియర్ ఆయన జీవితానికి గౌరవ ప్రతీకగా నిలిచిపోయింది. ప్రెస్ అంకుల్ మాటల్లో ఒక మితత, కదలికల్లో ఒక ప్రశాంతత ఉండేది. ముఖం మీద ఎప్పుడూ ఒక చిన్నపాటి చిరునవ్వు. ఆయన జీబురు జుట్టు బాల సాయిబాబా జుట్టును తలపించేలా ఉండేది. అది ఆయన వ్యక్తిత్వానికి ఒక ట్రేడ్ మార్క్ అయితే, పద్మిని ప్రీమియర్ ఆయన హృదయంలో వేసుకున్న ముద్ర.

లబ్బీపేట వీధుల్లో ఒక స్టేటస్ సింబల్ లాంటిది ఆ కారు. లేత నీలంరంగు, క్రోమ్ బంపర్లు, గాజు కిటికీలకు చుట్టూ నల్లటి రబ్బర్ అంచులు, ముందువైపు గాజు అద్దంపై వర్షపు నీటి బిందువులతో అటూ ఇటూ ఊగుతూ వైపర్ల ఆటలు, అన్నీ ఏదో కవిత్వం లాగా అనిపిస్తుంది. పెళ్లైన కొత్తల్లో కొనుక్కున్న సెకండ్ హ్యాండ్ కారు అది, కాని ప్రెస్ అంకుల్ దానికి ఇచ్చిన సంరక్షణ మాత్రం కొత్త కారు మాదిరిగానే ఉండేది.

ప్రతి ఉదయం, సూర్యుడు ఇంకా గుమ్మం దాటక ముందే అంకుల్ లేస్తాడు. రోజూ కార్‌ని బట్టతో తుడిచి, ఆదివారం మాత్రం దాన్ని షాంపూతో కడిగి, తర్వాత పొడిబట్టతో గంట పైన తుడుస్తాడు. బట్ట వెళ్లలేని మూలల్లో పళ్లు తోమే బ్రష్, ఇంకా సన్నట్టి కోణాల్లో చీపురు పుల్లలు పెట్టి తుడుస్తాడు. అంత శ్రద్ధ ఆ కార్ అంటే ఆయనకి. తుడిచినంత సేపూ కారులో పాటలు పెడతాడు. ఆ పాటలు కోసం చుట్టూ పిల్లలు చేరేవారు. మిల్లు బయట వాకిలి ఊడ్చి ముగ్గు వేసే నాగమణి ఆ పాటలు వింటూ హుషారుగా పని అవగొట్టేసేది. ఒక్కోసారి రామాయణం చూడాలా, లేక ప్రెస్ అంకుల్ కారు చుట్టూ చేరాలా అనేది తేల్చుకోలేక పిల్లలు ఇటు ఒక అడుగు అటు ఒక అడుగు వేసేవారు. మొత్తం తతంగం అంతా అయ్యాక చూడాలి కార్‌ని, నిగనిగ లాడిపోతుంది. దానిమీద ఎండ పడినప్పుడు బానెట్‌మీద నక్షత్రాలు వచ్చి కుర్చున్నాయా అన్నట్టు తళుక్కు మంటుంది. అది చూసి సన్నగా నవ్వుతాడు ప్రెస్ అంకుల్.

నీలిఛాయలలో ఉన్న ఆ కారు, కాలం పళ్లు కొరికి మసకబారినా, ప్రెస్ అంకుల్ కళ్లలో మాత్రం ఇంకా ఫ్యాక్టరీ నుండి కొత్తగా బయటకు వచ్చిన కాంతి ఉంటుంది. ఒక వేసవి మధ్యాహ్నం, మార్కెట్ రోడ్డు మధ్యలో పద్మిని ఆగిపోయింది. దాని మౌనంలో ఏదో వృద్ధాప్యం దాచుకున్న నిస్సహాయం. చుట్టుపక్కల వాళ్లు గుమికూడారు. సగంమంది తోసేందుకు, సగం మంది నవ్వుకోవడానికి.

'సార్, కనీసం ఓమ్నికి అప్‌గ్రేడ్ అవ్వండి!" అని ఎవరో హేళనగా చెప్పారు.

అంకుల్ ఒక్కసారి హుడ్‌ను తట్టి, మృదువైన చిరునవ్వుతో అన్నాడు, "ఈ కారు వరదల్లో కూడా వార్తలు చేరేసింది. పాతది కారు కాదు, మీ కళ్లే."

దశాబ్దాల క్రితం, జర్నలిస్టు జీవితం మొదలు పెట్టిన రోజు, అంకుల్ కలలకు రెక్కలు వచ్చిన రోజు, పద్మిని ప్రీమియర్ కూడా అతని జీవితంలో అడుగు పెట్టింది. అది కేవలం ఒక కారు కాదు; ఆయన ప్రతి ప్రయాణానికి సాక్ష్యం, ప్రతి సవాల్‌కి నిశ్శబ్ద సహచరురాలు. కృష్ణమ్మ అలలలో ఆర్టీసీ బస్సు మునిగి పోయిన రాత్రి, అంకుల్ అర్ధరాత్రి అక్కడికి చేరు

కున్నాడు. ఆ వార్తలను ప్రపంచానికి తెలియజేసే బాధ్యతను అంకుల్ భుజాన వేసుకుంటే, ఆ కారు ఆ కలతపెట్టే రాత్రిని కూడా నిశ్శబ్దంగా మోసుకెళ్లింది. వీఐపీ ఇంటర్వ్యూల గ్లామర్‌కి సాక్షి కూడా అదే. అర్ధరాత్రి, సెక్స్ ట్రాఫికింగ్ నుండి తప్పించుకున్న ఆ చిన్నారులను సేఫ్ జోన్‌కి జాగ్రత్తగా తీసుకెళ్లింది కూడా అదే పద్మిని.

ఆ కారు అంకుల్‌కి కేవలం ఒక యంత్రం కాదు, ప్రతి పోరాటానికి భాగస్వామి, ప్రతి జ్ఞాపకానికి కాపరి, ప్రతి విజయం వెనక నిలిచిన నిశ్శబ్ద సాక్షి. కాలం దాని రంగును మసకబరిచింది కానీ, ప్రెస్ అంకుల్ కళ్లలో అది ఇంకా మొదటిరోజున వలె మెరిసే సహచరిగానే మిగిలిపోయింది.

'పద్మిని ఒక యంత్రం కాదు, కథల్ని మోసే పాత్ర,' అనేవాడు. నిజమే, ఆ కారులో ప్రతి సీట్ ఒక సంఘటనని మోసి తిరిగేది.

అందుకే ఆ పరిసరాల్లో ప్రెస్ అంకుల్–పద్మిని అనుబంధం అనేది కేవలం ఒక మనిషి, కారు కథ కాదు. అది విధేయతకు ప్రతీక, స్థితిస్థాపకతకు సాక్ష్యం, పాత దానితో కొత్త ప్రారంభాలను సృష్టించే మనస్తత్వానికి నిలువెత్తు ఉదాహరణ.

ఆర్ట్స్ కాలేజీ దగ్గర ఉండేవాడు ప్రెస్ అంకుల్. అక్కడ నీళ్ల ఇబ్బంది, పైగా ఇంటి ముందు కారు కడిగితే, 'అబ్బో అబ్బో, ముగ్గు పోయింది, రొచ్చు రొచ్చు చేసారు,' అంటూ ఇంటి ఓనర్ గొడవ చేస్తుంటే జానీ ఉండే రైస్ మిల్లు దగ్గరకి వచ్చి కింద పైపు పెట్టి బండి కడిగేవాడు. ఆ తర్వాత పైకి వెళ్లి జానీ భార్య ఇచ్చే కాఫీ తాగేవాడు. ఆ రోజుల్లో పెద్ద కాంప్లికేషన్లు లేవు. అపాయింట్‌మెంట్లు, అపార్టుమెంట్ల ఎంట్రీ పాసులు అనే హంగులు లేవు. ఒక మనిషి ఇంకొకరి గడప ఎక్కి, ఒక చిన్న పలకరింపుతో, తన పద్మిని స్టార్ట్ చేసి, 'రా తల్లీ, లబ్బీపేట సందులన్నీ ఒక చుట్టు చుట్టొద్దాం,' అని చెప్పడం సాధారణ విషయమే. కానీ అలా పిలిచే మనసు, పిలిపించుకునే అదృష్టం కూడా ఉండాలి. జానీ కూతురు సనకి దక్కింది ఆ అదృష్టం. పద్మినిలో ముందు సీటుపైన కూర్చుని వెళ్తుంటే, చల్లటి గాలి ముఖానికి తగిలి, ఆమె జుట్టు అలల్లా ఎగురుతూ ఉంటే, కళ్ల ముందు ఒక చిన్నపాటి సిండ్రెల్లా ప్రపంచం తెరుచుకున్నట్టు అనిపించేది సనకి. దానిలో సోఫిస్టికేషన్ లేదు, కానీ స్వేచ్ఛ ఉంది. గ్లామర్ లేదు, కానీ ఆనందం ఉంది.

అలా ఎన్ని ఆదివారాలు ఆమెని ఆ కారులో తిప్పాడో గుర్తే లేదు. లబ్బీపేట సందుల్లో పద్మిని ఇంజిన్ మర్మరాలు, ముక్కు తాకే పెట్రోల్ వాసన, గాలి వేగం ముఖాన్ని ముద్దాడే ఆ చిన్న ఆనందాలు, అన్నీ ఆ ఆదివారాలే ఇచ్చిన జ్ఞాపకాలు.

కానీ ఆ దశ ఎక్కువ కాలం ఉండలేదు. ఆ రొటీన్ మారిపోయింది. మొదట కొన్ని వారాలు, వారం విడిచి వారం రావడం మొదలెట్టాడు ప్రెస్ అంకుల్.

ఆ తర్వాత అంకుల్ పూర్తిగా రావడం మానేశాడు.



'జర్నలిస్టు ఉద్యోగాల్లో మామూలే గదా? ట్రాన్స్‌ఫర్ అయింది,' అని ఇంట్లో చెప్పుకోవడం సన వింది. ఏదో శూన్యం మిగిలిపోయింది. పద్మినిని, ప్రెస్ అంకుల్‌ని, ఆయన చిరునవ్వుని అన్నిటినీ మిస్ అవ్వడం మొదలెట్టింది.

"వెళ్తున్నా అని నాకెందుకు చెప్పలేదు?" అడిగింది తండ్రిని.

"బహుశా, అది గుడ్‌బై కాదేమో తల్లీ," అన్నాడు జానీ.

ఎప్పుడో ఒక ఆదివారం, ఆ నీలి పద్మిని మళ్లీ ఆ మూలవీధిలోకి తిరిగి వస్తుందనే ఒక మౌన విశ్వాసం ఎక్కడో మిగిలిపోయింది ఆమెకి.

రాను రాను ఇంట్లో ప్రెస్ అంకుల్ పేరు విన బడటం తగ్గిపోయింది. మొదట ఆయన గురించి కబుర్లు చెప్పుకోవడం, తలుచుకోవడం, పద్మిని గురించి, గడిపిన అందమైన ఆదివారాలు తల్చుకుని సంతోషపడేవారు. తర్వాత, ఒక్కొక్కటిగా మసకబారిపోయాయి. పెద్దవాళ్లు ఇంకా ఏదో టచ్‌లో ఉండి ఉంటారేమో, కానీ సనకి మాత్రం ఆ బంధం అక్కడితోనే ఫుల్‌స్టాప్ అయిపోయింది.

సంవత్సరాలు గడిచాయి. చదువు అయిపోయి, వైజాగ్‌లో ఒక ట్రైనింగ్‌కి వెళ్లింది సన. ఆమెకి జానీ ఫోన్ చేసాడు.

''నీకు ప్రెస్ అంకుల్ గుర్తున్నాడా?'' అని అడిగాడు.

''గుర్తున్నారు,'' అంది, మనసులో ఆ పద్మిని ఇంజిన్ శబ్దం ఒక్కసారిగా వినిపించినట్టు అనిపించింది.

"వాడు అక్కడే వైజాగ్‌లో ఏదో చేస్తున్నాడట. జర్నలిజం మానేసి, ఏదో ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నాడని తెలిసింది. ఒకసారి కనుక్కోగలవా వాడ్ని?" అన్నాడు.

కంపెనీ పేరు కూడా చెప్పారు. "బహుశా ఆ కంపెనీకి కాల్ చేస్తే ఏమైనా వివరాలు ఇస్తారేమో చూడు," అన్నాడు.

కొద్దిసేపు మౌనం. "ఆయన అసలు పేరేంటి?" అడిగింది సన.

ఆ ప్రశ్న అడిగిన క్షణంలోనే నాకు ఒక వింత అనిపించింది. ఏళ్ల తరబడి తెలిసిన ఒక మనిషి, కానీ పేరే తెలియని ఒక స్నేహం!

చెప్పాడు.

'కంపెనీకి ఎందుకు ఫోన్ చేయాలి?' అనుకుంది.

గూగుల్ తెరిచి, ఆయన పేరు, కంపెనీ పేరు పక్క పక్కన టైప్ చేసింది. వెంటనే మొదటి రెండు ఫలితాల్లోనే ఆయన పేరు మెరిపించింది. ఆయన ఫోటో కూడా ఉంది. అదే చిరునవ్వు, అదే జీబురు జుట్టు. ఏళ్లను దాటుకొని ఆమె గుర్తుల్లోంచి బయటికి వచ్చినట్టు అనిపించింది. కింద ఒక ఫోన్ నంబర్ కనిపించింది. ఏమాత్రం ఆలోచించకుండా ఫోన్ చేసింది.

''హలో,'' అవతలి వైపు బండ గొంతు. సంవత్సరాల విరామం ఉన్నా, ఆ స్వరం ఒక క్షణంలోనే ఆమెని బాల్యంలోకి లాగేసింది.

ఒక శ్వాస తీసుకుని, "ప్రెస్ అంకుల్?" అంది.

అవతల మౌనం. అది గతం తలుపు ఒక్కసారిగా తెరచుకున్న నిశ్శబ్దంలాగా అనిపించింది. దాదాపు పది సెకండ్ల తర్వాత, "ఏరా తల్లీ నువ్వేనా?"

ఆ వాక్యం, ఆ క్షణం, కాలం గీసిన రేఖలు చెదిరి పోయినట్టు అనిపించింది.

"నేనే, అంకుల్ ఎలా ఉన్నారు?" కళ్లల్లో నీళ్లు తిరిగాయి ఆమెకి. గతం ఒక్కసారిగా దగ్గర కూర్చున్నట్టని పించింది. "నాన్న మీ గురించి వాకబు చేయమన్నారు. మీరు ఇక్కడ పనిచేస్తున్నారని తెలిసింది. నేను వైజాగ్‌కి ట్రైనింగ్‌కి వచ్చాను. మీ గురించి కనుక్కోమని చెప్పారు."

అవతల గొంతు కదిలింది, మాటల్లో ఒక వణుకు. "అవునా? నా నెంబర్ ఎక్కడ దొరికిందిరా తల్లీ? చాలా సంతోషంగా ఉంది. వాడు ఎలా ఉన్నాడు? చాలా రోజులైంది మాట్లాడి."

"గూగుల్‌లో దొరికింది అంకుల్. నాన్న బాగానే ఉన్నారు. మీ గురించి అడిగానని చెప్పమన్నారు. మీరు మాట్లాడాలనుకుంటే ఈ నెంబర్‌కి కాల్ చేయండి," అంటూ తండ్రి నెంబర్ వాట్సాప్‌లో పంపింది.

కొన్ని క్షణాల మౌనం. ఆ తరువాత, ఓ పసి చిరునవ్వు వినిపించినట్టుగా, "అలాగే అమ్మా. రేపు ఆది

వారం కదా? ఇంటికి రా. తప్పకుండా రా," అని చెప్పి లొకేషన్ పంపించాడు.

"వస్తాను అంకుల్," అని చెప్పేవరకు ఆ క్షణం గడ్డ కట్టినట్టే ఉంది ఆమెకి.

ఫోన్ పెట్టి, మీటింగ్‌కి వెళ్లిపోయింది కానీ మనసు మాత్రం గతం తలుపు దగ్గరే ఆగిపోయింది.

ఆదివారం మధ్యాహ్నం అంకుల్ ఇంటి గేట్ ముందు ఆగింది. గేటు కాస్త జంగుబడ్డట్టుంది, కానీ లోపల నుండి అంకుల్ వచ్చి స్వయంగా తలుపు తెరిచారు. ఆ చిరునవ్వు, ఏళ్లు గడిచినా మారని ఆతిథ్యం.

"రా, రా తల్లీ," అంటూ లోపలికి తీసుకెళ్లారు.

'ఆంటీ ఎక్కడ?' అని అడిగింది.

ఒక్క క్షణం ఆయన ముఖం ఖాళీగా మారింది.

"ఇంకా ఎక్కడ ఆంటీ అమ్మా?" స్వరం కొంచెం విరిగింది. "కోవిడ్‌లో వెళ్లిపోయింది. అప్పటినుండి ఒంటరివాడినే. రెండు భూములు అమ్మేసి ఆమెను కాపాడుకోవాలని ప్రయత్నించాను. కానీ వింటేగా? వద్దు పొమ్మని వెళ్లిపోయింది." ఆ మాటలు గాల్లో బరువుగా తేలాయి.

ఆ క్షణం ఆయనని చూస్తే ఏదో లోపల బిగుసుకు పోయినట్టు అనిపించింది సనకి.

అయినా, ఆయన వెంటనే చిరునవ్వు నవ్వేసి, "రా, కాఫీ తెస్తా," అంటూ లోనికి వెళ్లాడు. కాసేపు కబుర్లు చెప్పుకున్నారు. ఆ కాఫీకి ఒక ఇంటి వాసన, ఒక ఒంటరి తనపు చేదు కలిసిపోయి ఉన్నాయి.

ఇల్లంతా చూపించాడు. వెనుకవైపు తలుపు తీయగా, ఒక చిన్న కేఫ్ కనిపించింది. చెక్కపెట్టెలతో, పసుపురంగు బోర్డుతో, పది టేబుల్స్ మాత్రమే ఉన్న ఆ ప్రదేశం, ఎవరినో అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తున్న ట్టుంది.

"నన్ను ఒక్కడ్నే వదిలేసి వెళ్లలేక, మా వాడు ఇక్కడే చిన్న కేఫ్ పెట్టుకున్నాడు," అన్నాడు అంకుల్.

తల ఊపింది. ఏదో తెలీని బాధ కలిగింది ఆమెకి.

అప్పుడు కనబడింది పద్మిని.

అదే రంగు, అదే సొగసు, కాలం చెక్కలలోనూ చెక్కబడని ఒక జ్ఞాపకంలా నిలబడింది.

"హేయ్ పద్మిని! ఇంకా ఉందా?" ఆశ్చర్యంతో అడిగింది.

దాన్ని చూస్తే హృదయం లోపల ఏదో వెలుగుని తాకినట్టు అనిపించింది. కాలం వెనక్కి తిరిగిన క్షణం.

అంకుల్ తల వంచి, మృదువుగా కార్ హుడ్‌ని తడుముతూ, "అదెక్కడికీ పోతుందమ్మా? అది నాలో ఇంకో సగం. కానీ ఆంటీ లేకుండా ఒక్కడినే ఎక్కలేను. ఎప్పుడో ఒకసారి, చాలా అరుదుగా మాత్రమే తీస్తాను. ఇప్పుడు ఈ కేఫ్ ముందు వింటేజ్ కార్‌లా నిలబెట్టి ఉంచితే, ఎవరైనా కస్టమర్ ఫోటో తీసుకుంటే అదో ఆకర్షణగా మారింది. అందుకే ఉంచేశాం."

సనకి పద్మినిని చూసేకొద్దీ, ఆదివారాల కాఫీ వాసన, గాలికి ఎగిరే జుట్టు, లబ్బీపేట వీధుల హడావిడి, అన్నీ ఒక్కసారిగా తిరిగి వచ్చినట్టు అనిపించాయి.

అంకుల్ లోపలికి వెళ్లి తాళాలు తెచ్చాడు.

"ఎక్కరా ఒక రౌండ్ వేసి వద్దాం," అన్నాడు. ఆయన మాటల్లోనే కాకుండా, కళ్లల్లో కూడా ఒక చిన్న ఆనందం మెరిసింది.

ఒక క్షణం కూడా ఆలోచించకుండా, "సరే అంకుల్!" అంది.

వైజాగ్ వీధుల్లో తిరుగుతూ చేసిన ఆ ప్రయాణం, గతం తాకినట్టే అనిపించింది. ఇంటి ముందు ఆగాక, "ఇక నేను వెళ్తాను అంకుల్. నాన్నతో టచ్‌లో ఉండండి," అంది.

అంకుల్ చిరునవ్వుతో, "ఒట్టు. ఉంటాను," అన్నాడు.

గేటు దగ్గర నిలబడ్డ ఆయనను ఒకసారి తిరిగి చూసింది. కారు మీద చేయి ఆనిచ్చి నిలబడ్డాడు. అదే జీబురు జుట్టు, ప్రశాంతమైన చిరు మందహాసం ఆయన ఆభరణాలు. పద్మిని ప్రీమియర్ ఆయన ఆస్తి మాత్రమే కాదు, ఆయన జీవితానికి రూపం ఇచ్చిన ప్రతీక. ❋


వంశీ
పొలమారిన జ్ఞాపకాలు

పిల్లి రావుడు చేసిన మధుపర్కాల్ని అతని చేతుల్లోంచి అందుకోవడం జరిగితే ఇంకాళ్ల జీవితం మొత్తం శుభాలే శుభాలు.

అసలా పిల్లి రావుడు టైముకా మధుపర్కాలివ్వలేకపోతే ముహూర్తాలు మార్చుకున్నవాళ్లు కూడా వున్నారా మోరి గ్రామంలో.

*

# మధుపర్కాల రావుడు



మానేపల్లిలో లేడీస్ టైలర్ సినిమా తీస్తున్న రోజుల్లో నన్ను ఇంటర్వ్యూ చెయ్యడానికొచ్చిన గోపరాజు సుందర్రావుగారి నోట్లోంచి మొట్టమొదటిసారి విన్నాను మోరి గ్రామం పేరు.

ఆ తర్వాత శ్రీకనకమాలక్ష్మీ రికార్డింగ్ డేన్స్ ట్రూపులో ఒక పాటలో చేనేత కార్మికుల పన్లన్నీ తీసేను. మొన్నామధ్య అద్భుతంగా ఫ్లాపైన ఫ్యాషన్ డిజైనర్ సినిమాలో కూడా ఆ మోరి వీవర్స్ మీద తీసిన షాట్లు ఉన్నాయి. చేనేతే కాదు జీడిపప్పుకి కూడా బాగా ఫేమస్సయిన ఊరి మధ్యలో మాలక్షమ్మ, కనకమాలక్షమ్మ అమ్మవార్ల గుళ్ల కెదురుగా వున్న 'చలపతిరాయ నికేతనం' అన్న పేరుగల గోపీచందనం రంగు మేడ పెళ్లికళతో మహా సందడిగా వుంది.


మాగొప్ప మనిషైన పిల్లి రావుడు

దిగమర్రు, శృంగవృక్షం, బోడసకుర్రు, మార్టేరు, పాలకొల్లు లాంటి వూళ్లనించి బయల్దేరిన చుట్టాలు టాక్సీల్లోనూ, ఆటోల్లోనూ దిగిపోతున్నారు. రాజోల్లో బయల్దేరిన శర్మ పంతులుగారూ, తమలపాకులో పసుపు ముద్దలాగనిపించే అన్నపూర్ణమ్మగారూ మల్కిపురం రాజుగారి జట్కాలో దిగడంతో మొదలైన సందడి మామూలుగా లేదు.

ఆ ఉమ్మడి కుటుంబంలో పెద్దాయన మందుల కొట్టు సూరెబ్బాయిగారు అని అంతా పిల్చుకునే సూర్యనారాయణగారి కూతురు కున్నీకి పొద్దుట పెళ్లిచూపు లయ్యినియ్యో లేదో మధ్యాహ్నమే శుభవార్త చెప్పేసి ముహూర్తాలెప్పుడు పెట్టుకుందారంటా కబురెట్టేరు. కుర్రోడిది మొగల్తూరు, హైదరాబాదులో ఉద్యోగమంట.

దాంతో వాళ్లింటి పురోహితుడు మంగళంపల్లి వెంకట్రావుగారు లక్కవరంలో ఎవరికో వ్రతం చేయిస్తుంటే పట్టుకుని అర్జంటుగా ముహూర్తం జూడమంటే మూడు రోజుల్లో దివ్యమైన ముహూర్తం వుందని చెప్పేసి నైస్‌గా ఆ వ్రతంలోకి జారుకున్నాడాయన.

“మరీ మూడురోజులంటే మిగతావాటి సంగతెలాగున్నా మధువర్కాలు నెయ్యడానికి ఆ పిల్లి రావుడికి కుదురుతుందో లేదో,” అంటున్న వెంకటాచలంగారి ముఖం అదోలాగయిపోయింది.

అది చూసిన సుందర్రావుగారు, “కుదురుతుందిలే అన్నయ్యా! రావుడి సంగతి నేను జూసుకుంటాలేగానీ దాని గురించి నువ్వేం ఇదయిపోకు,” అన్నాడు.

“ఆ కొప్పాడిని రావుడింటికి పంపించి ఓసారి రమ్మను మాటాడదాం,” అని వెంకటాచలంగారనడంతో బయల్దేరెల్లినాడు వెంటనే వెనక్కి తిరిగొచ్చేసి, “ఇంట్లో లేడు,” అన్నాడు.

“ఎక్కడికెళ్లేడంట?”

“ఎవరో సుగర్ డాక్టరొచ్చేడని జెప్పి ఫస్ట్ బస్సులో పుల్లేటికుర్రు వెళ్లేడంట.”

అది విన్న వెంకటాచలంగారికి ఏదో కొంచెం ఇబ్బందిగా అనిపించడంతో కుర్చీలోంచి లేచి అలా కిటికీ దగ్గరకెళ్లి ఊచలు పట్టుకుని నిలబడిపోయి, “ఉట్టప్పుడు మన చుట్టూరా తిరుగుతా పేపర్లో చదివిన వార్తలూ, రాజకీయాలు తెగ మాటాడతా వుండే మనిషి మనకి పనిబడ్డప్పుడు లేకుండా పోయేడేంటీ?” అన్నారు.

“లాస్ట్ బస్సుకొచ్చేస్తాడ్లే అన్నయ్యా.”

“పెళ్లికసలు టైము లేదుగదా? ఆ రావుఁడు మధుపర్కం నేస్తే శుభం. ఆ జంట కలకాలం హేపీగా పిల్లాపాపల్తో ఉంటారని గొప్ప నమ్మకం గదా,” అంటా ఒకటే ఇదయిపోతున్న వెంకటాచలంగారు, “ఆడికి సుగరు జబ్బు చాలా ఎక్కువగా ఉంది,” అంటా చాలా గుర్తుచేసుకోడం

మొదలెట్టేరు. వాళ్ల చలపతిరాయ నికేతనంలో అంతకు ముందు జరిగిన పెళ్లిళ్లన్నింటికీ మధుపర్కాలు రావుడే నేసేడు.

అసలు పెళ్లి అని తెలిస్తే చాలు రావుడికి ఎవరూ చెప్పక్కర్లేదు. సంతోషంతో చాలా హడావుడి చేసేస్తా సొసైటీకెళ్లి నూలు తెచ్చేసుకుని, 'పని మొదలెట్టాలి బేగా అన్నం పెట్టేయ్,' అంటా భార్య కాళ్లకింద నిప్పుల కుంప టెట్టేస్తాడు.

చొక్కా, షరాయీ విప్పి మూలకిసిరేసి తలారా స్నానం చేసొచ్చి లుంగీ బనేలూ వేసేసుకుని దేవుడికి దీపం వెలిగించి దణ్ణవెట్టుకుని మగ్గంలోకి దిగేడంటే ఇంకంతే. పగలూ రాత్రీ అని చూసుకోనా పనోడు మొండోడు కూడాను.

ఆ జంట ఆనందంగా కలిసి బతకడానికి తన మధుబర్కాలు కారణమవుతున్నాయనే గొప్ప తృప్తి రావుడిలో కనిపిస్తుందని అతని భార్య పక్కింటోళ్లకి చెబుతుందంట. అవే దారాలు, అవే మగ్గాలు, అదే నేసే పద్ధతి.

కానీ ఈ మోరి మొత్తం మీద రావుడికే ఎందుకు పేరొచ్చింది? ఆ రావుడి చేతిలో ఏదో మాయ ఉంది. అది నమ్మకం కంటే చాలా పెద్దది.

నాలుగు మాటలు మాటాడితే రెండింట్లో హాస్యం ఉంటది. వెటకారం మమకారం కలగలిపి జమిలినేత బట్టల్లాగుంటాయా రావుడి మాటలు. తెల్లబట్టలేసుకు నుంటాడు. సన్నగా రివటలా నేతలో అడ్డం పోగుల్ని బుట్టలో కలిపేసినోడిలాంటి పర్సనాలిటీ. అలాంటా రావుడికి ఈ ముగ్గురన్నదమ్ములంటే మహా ఇష్టం.

ఆవేళ పోతురాజు కొట్లోంచి మిఠాయి పొట్లం తెచ్చుకు తింటున్న రావుడు, "మీకు ఇంతున్నా ఒక విషయంలో మట్టుకి నాకంటే చాలా తక్కువండీ," అన్నాడు.

చదూతున్న పేపర్లోంచి తల బయటపెట్టిన వెంకటా చలంగారు ఏంటన్నట్టు చూసేరు.

"నాకు సుగర్ వుంది. మీకు ఉందా మరి?" అన్నాడు రావుడు.



రావుడు నేసిన మధుపర్కం

"మరి మిఠాయి ఉండ ఎందుకు తింటున్నావు?" అడిగేరు వెంకటాచలంగారు.

"మీరూ ఇదే అడిగి మా ఆవిడా ఇదే అడిగి... మీకింకేం పన్లేదేంటండీ... చూడండి పంచదార మనకి భయపడాలిగానీ మనం పంచదారకి భయపడగూడదండీ. అది పిరికోళ్ల లక్షణం," అంటా వాళ్ల అరుగుమీద కూర్చుని ఆబగా తింటున్న వాడల్లా వంటగదిలోకెళ్లి పోయి, "అమ్మా... సత్యవతమ్మగారూ... పిల్లి రావుడొచ్చే డమ్మా కాఫీలో కొంచెం పందార ఎక్కువెయ్యండేం," అనేటప్పటికి సుందర్రావుగారి భార్య సత్యవతమ్మ ఐదు నిమిషాల్లో కాఫీ కలుపుకొచ్చి అందించేవారు.

ఆ గ్లాసుని రెండు చేతుల్తోనూ పట్టుకుని ఊదు కుంటా చప్పరిస్తా చాలా తృప్తిగా తాగేవోడు.

పెద్దాయన మెదళ్లో ఆ పిల్లిరావుడే కల తిరుగు తున్నాడు. ఏ పన్లు ఎలా జరిగినా ఆ రావుడు నేసే మధు బర్కాలే ముఖ్యం అనుకుంటా శుభలేఖలు పంపాల్సిన జాబితా రాసుకుంటా, "ప్రింటింగ్ కిచ్చెయ్యండ్రా శ్రీలక్ష్మీ

ప్రెస్ మాధవరావుకి," అంటా తమ్ముళ్లిద్దరికీ పురమాయిస్తా, "రవీంద్రనీ భారతినీ పిల్లల్తో పాటొచ్చెయ్యమని టెలిగ్రామియ్యండి. రయిలు టిక్కట్లు గట్రా దొరక్కపోతే కారు కట్టించేసుకు బయల్దేరిపోయి తెల్లారేటప్పటికల్లా వుండాలని చెప్పు సుందర్రావ్. కళ్లెంకటస్వామికి టెంటు సామాన్లు చెప్పాలి. పందిట్లో చాందిని వెయ్యాలి, బుట్టలు కట్టాలి," అంటా చాలా పురమాయింపులు చేస్తున్నాడుగాని లోపల్లోపల ఆ పిల్లిరావుడే కబాడీ ఆడ్డంతో, "ఆడేమైనా పలికేడా?... కాళ్లూ చేతులూ ఆడ్డం లేదురా నాకూ..."

తమ్ముళ్లిద్దరూ సర్ది చెప్పేసి పంపించేస్తే అలా వెళ్లినోడల్లా ఇలా తిరిగొచ్చేసి... "బొంబాయి నించి చిట్టినీ అల్లుడ్నీ కూడా రమ్మనమను. దేవీ స్టూడియో సూర్రావు మేష్టారికి కూడా కబురు చెయ్యండి... మోరి నించి వృంగాగ్రాదు వెళ్లే దారిలో పోతురాజు గుడి దాటింతర్వాత పిల్లి రావుడి ఇల్లు. ఎలాగైనా పట్టుకోండ్రా రావుడ్ని. పెళ్లి బట్టలకి మీరు కారు మాటాడుకుని మధ్యాహ్నం నుంచి రాజమండ్రి వెళ్లాలి. టైలర్ కోడి సూర్యంతో కూడా మాటాడాలి," అంటా లోపలికెళ్లినా వెంకటాచలంగారు లోపల్లోపల నానా హైరానా పడిపోతా ఏదోరకంగా మాట కల్పించుకుని పిల్లిరావుడి ప్రస్తావన తెస్తున్నారు.

నేసిన చీరలు సొసైటీలో ఇవ్వడానికెళ్తున్న బొమ్మిడి భాస్కర్రావుని ఆపేసిన కొప్పాడి, ఆ పిల్లిరావుడు రాగానే చెప్పు అని, రావుడింటికి దగ్గర్లో వుండే ఆ పొట్టి సైకిళ్లు అద్దెకిచ్చే ఖిలాయ్ వాడిక్కూడా ఓ మాటేసేడు. అసలీ పిల్లి రావుడి పేరు జనంలోకి ఇంతలాగ ఇంకిపోడానికి, ఇంత ఎత్తున మారుమోగిపోడానికీ వెనకాలో స్టోరీ ఉంది.

కుటుంబాన్ని గట్టెక్కించడానికి తల తాకట్టు పెట్టి గల్ఫ్ వెళ్లి బంగారం, డబ్బుతో తిరిగొచ్చిన గోగుల నీలకంఠం తన పెద్ద కూతురు తులసీలక్ష్మికి సంబంధాలు వెతకడం మొదలెట్టేడు.

కుందనపు బొమ్మలాగుండే తులసికి మొదటిసారి చూసిన సంబంధమే సెట్టయిపోయింది. అబ్బాయి పేరు రామభద్రం. డిగ్రీ దాకా చదూకున్నాడు. సొంత మగ్గాల మీద వేయించిన చీరల్తో సొంతంగా పెట్టుకున్న షాపుం దాళ్లకి.

నీలకంఠం ఊహించని సంబంధం. తన స్థితికి మించిన సంబంధం. 'సాక్షాత్తూ శివుడే చూపించేడీ సంబంధం,' అంటా చాలా సంబరపడిపోయేడు.

తులసికి పెళ్లి కుదిరిందని ఊరూవాడా టాంటాం అయిపోడంతో, 'తులసి పెద్దింటి కోడలవుతుందంట గదా,' అంటా మాటాడుకోడం మొదలెట్టేరంతా.

వార్త అలా విన్నాడోలేదో చాలా హుషారుగా మగ్గం గోతిలోకి దిగిపోయిన రావుడు తన పని తను చేసుకుంటా పోతున్నాడు.

మర్నాడే ఆ నీలకంఠం కుటుంబం ఒక బాధాకరమైన వార్త వినాల్సొచ్చింది.

అమ్మాయంటే గిట్టనోళ్లు అబద్ధాలన్నీ పోగేసి ఆకాశరామన్న ఉత్తరాలు రాసేటప్పటికి నమ్మేసినా మగ పెళ్లివాళ్లు సంబంధం మాకొద్దంటా కబురెట్టేటప్పటికి ఊరంతా గోలయిపోయింది.

అదంతా చూసిన తులసి ఆత్మహత్య చేసేసుకుందామనో నిర్ణయానికొచ్చేసేటప్పటికి, పిల్లెక్కడ దక్కకుండా పోద్దో అని భయపడుతుందా తల్లి శాంత.

తన గదిలో కెళ్లిన తులసి దూలానికి చీర వేలాడదీస్తుంటే గది బయట కూర్చున్న తల్లి నెమ్మదిగా నిద్రలోకి జారుకుంది.

తల్లి పడుకుందని కన్ఫర్మ్ చేసేసుకున్న తులసి ముక్కాలి పీటపైకెక్కి తలని ఉరిలోకి తోసేసి పీటని ఎడం కాలితో తన్నెయ్యబోతున్న ఆ అర్ధరాత్రి టైములో దబదబమంటా ఇంటి తలుపు బాదుతున్నారెవరో.

నీలకంఠం తలుపు తీస్తుంటే శాంతక్కూడా మెలుకువొచ్చింది. లోపలున్న తులసికి ఏం చెయ్యాలో అర్థంగాక పీటమీంచి కిందికి దిగిపోయి మూల నిలబడిపోయింది. ఈలోగా లోపలికొచ్చిన శాంత అక్కడ జరుగుతున్నది చూసి గుండెలు దబదబా బాదేసుకుంటా ఏడ్డం మొదలెట్టింది.

తలుపు తీసిన నీలకంఠానికెదురుగుండా పిల్లి రావుడు.

చేతితో యూరియా సంచితో నిలబడ్డ రావుడు ముఖం నిండా శుభాన్ని పులుముకున్నాడేమో నవ్వుతా



రావుడు వాళ్లింట్లో మగ్గం

లోపలికొచ్చి ఆ సంచీ అందిస్తా, "అమ్మాయి పెళ్లికి ఇవిగో మధుబర్కాలు. నేత ఇప్పుడే అయ్యింది. ఇవేళ మంచిరోజు గదా నీకు ఇచ్చేసేకా స్నానం చేసి శివాలయానికెళదారని వచ్చేను," అనా రావుడంటుంటే ఏం మాటాడకుండా దేవుళ్లా మాటాడ్తున్న ఆ రావుడ్నే చూస్తున్నాడు నీలకంఠం.

"చాలా తృప్తిగా నేసేవనిపిస్తుందిరా నాకు. మా చెల్లెల్ని లేపి లోపల పెట్టించు," అంటుంటే ఏడుస్తా అక్కడికొచ్చింది శాంత. నీలకంఠానికీ, రావుడికీ విషయం అర్థమైపోయింది.

"సమయానికి తలుపుకొట్టేవు గాబట్టి సరిపోయిం దన్నయ్యా. లేకపోతే ఈ ఇంట్లో ఎలాంటి ఘోరం జరిగి పోయేదో" అంటా ఆ రావుడి కాళ్లమీద పడిపోయింది శాంతమ్మ.

ఎప్పుడూ లేందా నీలకంఠం కళ్లల్లో నీళ్లు.

చీకట్లో నిలబడి ఏడుస్తుంది తులసి.

"ఇవేళ మంచిరోజు. టైముకి ఆ శివయ్యే కైలాసం నించి నాకు కబురెట్టి మీ తలుపు కొట్టమన్నాడేమో! శుభ్రంగా స్నానాలు చేసి గుడికెళ్లిరండి. చూస్తుండండి అంతా మంచే జరుగుద్ది," అంటా మధుపర్కాల సంచీ శాంత చేతిలో పెట్టేసి వెళ్తన్నా రావుడు ఆ చీకట్లో తుడుచు కుంటున్నాడు కళ్లు.

❇

ఏంజరిగిందో తెలీదుగానీ, ఆ సాయంత్రమే రామ భద్రం తండ్రి శంకర్రావుగారు కారేసుకొచ్చి జరిగిందానికి క్షమార్పణలు చెప్పి పెళ్లికి ఏర్పాట్లు చేసుకొమ్మని చెప్పెసెళ్లేడు.

ఇదేదో కలలోలాగ జరిగిపోయింది.

పంచెలచాపూ, చీర పట్టుకునొచ్చి రావుడి దంపతుల కాళ్లకి దణ్ణవెట్టుకున్న నీలకంఠం దంపతులు, "ఆ టైములో మధుపర్కాలు పట్టుకొచ్చిన నీ పుణ్యమే ఇదంతా... అవొచ్చిన వేళావిశేషమే ఇదంతా," అంటా మాటాడ్తుంటే ఊరూవాడా పాకిపోయిందీ శుభవార్త.

అప్పట్నుంచీ ఈ చుట్టుపక్కల ప్రతీ పెళ్లికూతురుకి పిల్లి రావుడే మేనమామ. ప్రతీ పెళ్లికొడుకూ పెళ్లి

కూతురూ రావుడు చేసిన మధుపర్కాలు కట్టుకు తీరాల్సిందే. అదే ఆనవాయితీ, అదే లాంఛనం.

*

మల్కిపురంలో బస్సు దిగిన రావుడి ఒళ్లంతా చింత నిప్పుల మీద సీనారేకులా కాలిపోతుంది. నూట రెండు జ్వరం. ఒణికిపోతా చేతులు దండలా కట్టుకుని నెమ్మదిగా నడిచొస్తున్న రావుడికి ఎదురైన బిలాయోడు వెంకటాచలం గారమ్మాయికి పెళ్లి కుదిరిన సంగతి చెప్పేడు.

అంతే, ఎగిరిగంతేసినా పిల్లి రావుడు చలపతిరాయ నికేతనం వేపు పరుగెట్టేడు.

"మనిషికి జొరమండీ," లోపలికొస్తున్న రావుడి గురించి వచ్చీరాని తెలుగులో చెప్పేడు బిలాయోడు.

"అయ్యో... అవునా!" నిట్టూర్చేరు సూరబ్బాయి గారు.

పొద్దుట్నుంచీ ఎదురుచూస్తున్న రావుడ్ని చూస్తా చాలా ఇదయిపోయినా వెంకటాచలంగారు, "నువ్వే గట్టెక్కించాలి," అన్నారు.

"మనింట్లో పెళ్లికి నేను నెయ్యకపోతే ఎలాగండి బాబా," అంటానే జ్వరంతో ఒణికిపోతున్న రావుడ్ని చూసిన మందులకొట్టు సూరబ్బాయిగారు, వాళ్ల వాటా లోంచి డబ్బా తెచ్చి రెండు బిళ్లలూ ఒక గొట్టం ఇస్తే, అవేసుకుని ఆ రాత్రే మగ్గంలోకి దిగేడు.

తెల్లారింది.

నేతపని నెమ్మదిగా అవుతుందిగానీ మొరాయించిన జ్వరం అలాగే వుండటంతో జనార్థనరావు డాక్టర్ని పిలిపించేరు.

"రెండోపక్కకి కూడా వచ్చేద్దేమో సూది. కొంచెం జాగ్రత్తగా చూసి గుచ్చండేం," అంటా డాక్టర్తో జోకు లేస్తున్న రావుడి జబ్బమీద కసక్మని దిగడిపోయిందది.

చిన్న తలనొప్పొస్తే దుప్పటి ముసుగుదన్నే ఆ రావుడు గజగజా వణికిస్తున్న అంత జ్వరాన్ని లెక్క జెయ్యడం లేదు. మగ్గంలోంచి బయటికి రాడం లేదు. నేయడం కాసేపాపి పడుకోమంటే టైము లేదంటన్నాడు. బత్తాయి రసం తాగమని గ్లాసిస్తే కొంచెం ఎంగిలిపడి గ్లాసు పక్కనబెట్టేసేడు. ఊపిరి వేడిగా వస్తుంది, కళ్ల ఎరుపు తగ్గడం లేదు. ఏ మందూ పనిచెయ్యని ఆ శరీరాన్ని తెగ నలిపేస్తున్నాడు. టైము చూస్తే చాలా తక్కువుంది. అప్పటికి పూర్తి చెయ్యగలడా! అదోలా కలతిరుగుతున్నారా వెంకటాచలంగారు.

కాసేపు పనాపమన్న పెళ్లంతో నవ్వుతా, "సుగరు ందని మిఠాయుండ తినడమే మాన్లేదు నేను. జొర మొచ్చిందని మధుబర్కం నేయడం ఆపేస్తానా జెప్పు?... అసలు అందరి ఇళ్లలెక్కా వేరు ఆ ఇంటి లెక్కవేరు. మన కులం గాకపోవచ్చు ఆ ఇంటి మనుషుల్తో నాకున్న బంధుత్వం అంత గొప్పది... కాదంటావా?" అనా పెళ్లాన్ని నిలదీసి అడుగుతుంటే అవునవునన్నట్టు తలాడించి వెళ్లిపోయింది కాఫీ కాయడానికి.

కున్ని పెళ్లికి మిగతా ఏర్పాట్లన్నీ చెకచెకా సాగిపో తున్నాయి.

సీఎల్ నరసింహారావుగారిల్లు విడిదికి ఏర్పాట్లు చేసేరు. రాజోలునించి విశ్వనాథంగారొస్తే ఆయన దగ్గర కెళ్లిన శరత్ పంతులుగారు వంటల వ్యవహారాలు మాటాడ్తున్నారు. పొద్దుటపూట ఫలహారాలేంటీ, మధ్యాహ్నం భోజనాల్లో వంటకాలన్నింటితో పాటు ఆవపెట్టిన పనసపొట్టు కూర తప్పనిసరిగా వుండి తీరాలి... ఇలా చెప్పుకుంటా పోతుంటే రూళ్ల కాయితం మీద చాలా శ్రద్ధగా రాసుకుంటున్నారు విశ్వనాథంగారు.

రాజమండ్రి బ్రిడ్జ్ మీంచెళ్లే రైలు బండిలాగ పను లన్నీ చెకచెకా జరిగిపోతున్నాయి.

పచార్లు చేస్తున్న వెంకటాచలంగారి మనసు మాత్రం పిల్లి రావుడి మీదే వుంది. రావుడి దగ్గర కెళ్లొచ్చినా డాక్టర్ జనార్థనరావుగారు, "ఎన్ని రకాల మందు లేస్తున్నానో... ఏదో పగబట్టినట్టు తగ్గడం లేదా జ్వరం," అంటా ఆశ్చర్యపోతున్నారు.

కునుకు లేకుండా కనీసం నడుం కూడా వాల్చ కుండా, ఏ బిళ్లయినా వాడితే మత్తువల్ల కునుకుగానీ పట్టేస్తదేమో అని మందు వాడినట్టు నటిస్తున్నాడుగానీ ఏదీ మింగకుండా ఆ మధుపర్కం నేస్తున్నాడు రావుడు.

*

మూడోనాడు తెల్లారేసరికి మధుపర్కం నేత పూర్తయ్యింది.




మోరి చేనేత సొసైటీ

తనే స్వయంగా చెంబు ఇస్త్రీ చేసి అందంగా మడత బెట్టినా బట్టల్ని రెండు చేతుల్లోకి తీసుకుని అప్పుడే కడుపు లోంచొచ్చిన బిడ్డకి స్నానం చేయించేక చేతుల్లోకి తీసుకుని చూసుకుంటున్నట్టు చూసుకుంటా మురిసిపోతా తెగ ముచ్చటపడిపోతా యిష్టంగా నిమురుతుంటే ఎక్కడలేని బలం వచ్చేస్తుంది.

ఆ బట్టల్ని యూరియా సంచిలో పెట్టుకుని బయల్దేరేడు.

మధుపర్కాలా చలపతిరాయ నికేతనంలో ఇచ్చే సేకా గ్లాసునిండా పందారేసిన కాఫీ ఇమ్మని సత్యవతమ్మ గారి దగ్గర గొడవచేసి పెట్టించుకు తాగేసి వెళ్తున్న రావుడ్నే వెనకబారునించి చూస్తున్న వెంకటాచలంగారు ఏదేదో సణుక్కుంటున్నారు మనసులో.

అరగంట తర్వాత తెల్సింది.

ఇంటికెళ్లిన రావుడు వాళ్ల అరుగుమీద చతికిలబడి ప్రాణాలొదిలేసేడని.

అగులు గుద్దుకుంటా వచ్చినా మనిషి సంగతి వెంకటాచలంగారికి చెపితే, “నా లెక్క ప్రకారం ఆ రావుడు మొన్నే వదిలెయ్యాలి ప్రాణాలు. కానీ, మా కున్నీతల్లి మీదున్న మాగొప్ప ప్రేమ కారణంగా ఈ మధుపర్కాల నేత పూర్తిచెయ్యడానికి పోతున్న ప్రాణాల్ని వెనక్కి లాక్కుంటా బిగబట్టుకుని పని పూర్తిచేసేడు, ఇప్పుడొది లేసేడు,” అని మనసులో అనుకుంటున్నాననుకుంటా పైకే అనేసేరు.

*

ఆ పిల్లి రావుడి పెద్దదినం అయిపోయిన సాయంత్రం పూట అతనికి బాగా సొంత మనిషీ, సొంత బామ్మర్దీ అయిన తాతాలికి కబురెట్టిన వెంకటాచలం గారు, “నువ్వు తప్ప ఇంకెవ్వరూ చెప్పలేరు... మీ బావ అకాల మరణానికి కారణమేంటి?” అన్నారు.

“బోడసకుర్రులో తెలుకుల రావులు మేనకోడలి పెళ్లంటే మధుపర్కాలు నేసిచ్చేడు మా బావ. కానీ పెళ్లయిన నెల్లోనే వాళ్లిద్దరూ విడిపోయేరు. డబ్బుల కోసం వెళ్లిన మా బావతో ఇది చెప్పి ‘ఇంకేం ఇస్తాం’ అన్నారు. ఇలాంటివి వినడం మొదటిసారి అవడంతో బెంగెట్టేసు కున్న మా బావ షుగరుందని తెల్సినా ఇష్టానికి పందార తినేసి ఇలా ప్రాణాల మీదకి తెచ్చుకున్నాడు,” అంటా లేచిన ఆ తాతాలు, వెనక్కి తిరిగి కూడా చూడకుండా వెళ్లిపోయేడు.

❖ ఎ. జగన్నాథశర్మ

# రెప్పల్లో దాగిన చూపులు

మూడురోజుల నుంచీ వర్షం. వరద వెల్లువెత్తుతున్నది. క్యాబ్ నడవడం కష్టంగా ఉన్నది. నానా హైరానా పడుతున్నాడు డ్రైవర్.

విల్లాలన్నీ నగరశివార్లలోనే నిర్మిస్తారేమో! చాలా దూరం రావాల్సి వచ్చింది. ఐలండ్ విల్లాస్ ఎక్కడ ఉన్నాయో, ఏమో! వెనక్కి తిరిగి వెళ్లిపోదామనిపిస్తున్నది, కాని అసాధ్యం! ఈ వర్షంలో వెనక్కి తిరిగి వెళ్లడం ప్రాణానికే ప్రమాదం!

కృష్ణగాడు ఐఎఎస్ ఆఫీసరు. రిటైరయిపోయాడు. ప్రశాంతంగా ఉంటుందని, ఇదిగో! ఇంత దూరంలో విల్లా కొనుక్కున్నాట్ట!

'ఈసారి హైదరాబాద్ వచ్చినప్పుడు ఓసారి మా విల్లాకు రారా! విల్లా కల్చర్ ఎలా ఉంటుందో చూద్దువుగాని. రైటర్‌వి కదా, పనికొస్తుంది,' అన్నాడు కృష్ణగాడు. అయిదారు నెలలుగా ఫోన్లో ఒకటే గోల చేస్తున్నాడు. లోకేషన్, అడ్రస్ అన్నీ పంపించాడు.



బంధువులింట పెళ్లికి హైదరాబాద్ వచ్చాను. వస్తున్నప్పుడే ఇలా వస్తున్నానని కృష్ణగాడికి ఫోన్ చేద్దామనుకున్నాను. కాని చెయ్యలేదు. వాణ్ణి సర్‌ప్రైజ్ చేద్దామన్నది నా ఆలోచన.

పెళ్లినాడు ఓ మోస్తరుగా వర్షం కురిసింది. మర్నాడు ముంచెత్తింది. ఇవాళయితే ఇదీ పరిస్థితి. పొద్దున్నే బయల్దేరతానంటే...

'సారె ఇచ్చారుగదా, ఆ స్వీట్లన్నీ ఎవరు తింటారు? అన్నీ ప్యాక్ చేసి ఇస్తాను. పట్టుకెళ్లండి,' అన్నది బంధువు.

'మీ ఫ్రెండ్‌ని కలసి అటునుంచి అటే వెళ్లిపోతానంటున్నారు కదా! ఆగండి,' అన్నది. సాయంత్రందాకా ఆపి, ఉండా, ఉడుతా ప్యాక్ చేసి ఇచ్చిందప్పుడు. ఇచ్చినవి పట్టుకుని బయల్దేరేసరికి ఇదిగో! ఇలా వర్షానికి బలయ్యాను.

"వచ్చేశాం సార్! లోకేషన్‌కి వచ్చేశాం. దిగండి!" చెప్పాడు డ్రైవర్.

దిగాలంటే భయంగా ఉన్నది. అక్కడ ప్రవహిస్తున్న నీరు చూస్తుంటే... అందులో కొట్టుకుపోతానేమో అనిపిస్తున్నది. అయినా తప్పదు, దిగాల్సిందే! ఛార్జ్ చెల్లించి, క్యాబ్ దిగాను. సెక్యూరిటీని సంప్రదించేందుకు అటుగా వెళ్తుంటే... రానవసరంలేదు, లోనికి వెళ్లండి అన్నట్టుగా చేతులూపాడు సెక్యూరిటీ.

లోనికి ప్రవేశించాను. కృష్ణగాడిది స్ట్రీట్ నెంబర్ 7లో విల్లా నెంబర్ 11. చేరుకున్నానక్కడికి. కాలింగ్ బెల్ ప్రెస్ చేశాను.

తలుపులు తెరుచుకున్నాయి. నలభై అయిదూ, యాభై ఏళ్ల వయసున్న ఓ స్త్రీమూర్తి ప్రత్యక్షమయింది. నన్నూ, నా సూట్ కేస్‌నూ చూసింది.

"రా రా," అన్నది.

నేను లోపలికి వెళ్లగానే ఒలిపిరి రాకుండా వెంటనే తలుపులు మూసేసింది. "ఏంటింత ఆలస్యం? ఫ్లైట్ లేటా?" అడిగింది.

సమాధానం చెప్పేలోపే...

"క్యాబ్ డ్రైవర్ లోపలికి రానన్నాడా? బాగా తడిసి పోయావు? వెళ్లు! గీజర్ ఆన్ చేసుకుని, ముందు స్నానం చేసి రా," అన్నది.

తటపటాయించాను.

"ఏంటా తటపటాయింపు! అదిగో! ఆ రూం నీకోసమే," అన్నదామె. రూమ్ చూపించింది.

"కృష్ణ..." అంటూ అడగబోయాను.

"కృష్ణ పూనా వెళ్లాడు. ఎల్లుండొస్తాడు. అందుకే నిన్నివాళ రమ్మన్నది," అని నవ్విందామె.

ఆలోచనలోపడ్డాన్నేను. గమనించిందామె.

"అన్నీ తీరిగ్గా ఆలోచిద్దూగాని, ముందు స్నానం చేసిరా శేఖర్!" అన్నది. వెనుకనుంచి నా భుజాలు పట్టుకుని, ముందుకు తోసింది. తప్పదిక! స్నానంచేసి బట్టలు మార్చుకోవాల్సిందే అనుకున్నాను.

కృష్ణగాడి భార్యను నేనెప్పుడూ చూడలేదు. ఆ అవకాశమూ రాలేదు. రిటైర్ కాకముందు కృష్ణగాణ్ణి సెక్రటేరియట్‌లో కలసి వెళ్లిపోయేవాణ్ణి. ఎవరో గుజరాతీ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నానన్నాడు వాడు.

ఆ అమ్మాయి ఈమేనా? వయసులో చిన్నదిలా ఉంది.

వయసులో చిన్నదా? పెద్దదా? పక్కన పెడదాం. నా పేరు శేఖర్ కాదు. ఈ శేఖర్ ఎవడు? వాణ్ణెందుకు ఈమె రమ్మనట్టు? పైగా కృష్ణగాడు లేనివేళ రమ్మన్నది. అందులో ఆంతర్యం ఏమిటి? శేఖరెవరో బాగా దగ్గరి వాడయి ఉంటాడు. అచ్చు నాలాగే ఉండి ఉంటాడు. నన్ను శేఖర్ అనుకుంటున్నది. అందుకే నన్ను ఏకవచన ప్రయోగంలో సంబోధిస్తున్నది. ఏదేమయినా ఈ వ్యవహారంలో తలదూర్చడం ప్రమాదకరం. స్నానంచేసి, బట్టలు మార్చుకుని, వర్షం తగ్గినా తగ్గకపోయినా బయట పడడం శ్రేయస్కరం అనుకున్నాను.

స్నానం చేశాను. బట్టలు మార్చుకున్నాను. తడిబట్టల్ని ఎలా తీసుకుని వెళ్లాలా? అని ఆలోచనలో పడ్డాను. అంతలో ఓ ప్లాస్టిక్ కవర్ తెచ్చి ఇచ్చిందామె.

"ఇందులో ఆ తడిబట్టలు పెట్టుకుందూగాని, కవర్ ఉంచుకో! అందాకా వీటిని బాల్కనీలో ఆరనీ," అన్నది. ఆరేసేందుకు తడిబట్టల్ని పట్టుకుపోయింది.

వేడివేడి నీళ్లతో స్నానం, పొడిబట్టలు... హాయిగా ఉంది. ఇలాంటప్పుడు ఓ అరగ్లాస్ రెడ్ వైన్ తీసుకుని, రెండు చపాతీలు తిని పడుకుంటే... స్వర్గంలో ఉన్నట్టు ఉంటుందనుకున్నాను. అనుకున్నదే ఆలస్యం...

"కమాన్ శేఖర్! నీ కోసం వేచిన జీడిపప్పు, వేడివేడి పెసర పుణుకులూ, రెడ్ వైన్ రెడీ," అంటూ కేకేసిందామె.

"వస్తున్నాను," అన్నాను, మరో ఆలోచన లేక పోయింది నాకు. పరుగులాంటి నడకతో చేరుకున్నా నామెను.

ఆస్ట్రేలియా బ్రాండ్. వైన్ బాటిల్ ఎంత బాగుందో! బాటిలే ఇంత అందంగా ఉంటే... మరి లోపల వైన్ ఎలా ఉంటున్నది చెప్పనక్కర్లేదు. వంపులు తిరిగిన వైన్ గ్లాసులు రెండున్నాయి. అంటే నాతోపాటుగా ఆమె కూడా వైన్ తాగుతుందన్నమాట! తాగనీ! తాడోపేడో తేలిపోతుంది అనుకున్నాను.

వెల్ కం అన్నదామె. భుజాలు పట్టుకుని, నన్ను ఓ కుర్చీలో కూర్చోబెట్టింది. ఎదురుగా ఉన్న కుర్చీలో తాను కూర్చున్నది.

వైన్ పోసి గ్లాసందించింది. తానో గ్లాసు తీసు కున్నది.

ఫస్ట్ సిప్ చేశాను. అదిరిపోయింది వైన్.

గుడ్ అన్నాను. వెంటనే రెండో సిప్ చేశాను. ఆసరికి ఆమె మొదటి సిప్ చేసి, నవ్వుతూ చూసింది నన్ను.

"శేఖర్ నిన్నెందుకు రమ్మన్నానో తెలుసా?" అడిగింది. తెలియదన్నట్టుగా తలూపాను.

"ఎల్లుండి మార్నింగ్ కృష్ణ వస్తాడు. ఆ నైట్ అతన్ని మనిద్దరం చంపేయాలి," అంది.

ఒక్కసారిగా నిలువెల్లా వణకిపోయాను. ఎందుకో తుపానులో సముద్రాన్నీ, చంద్రుడులేని అమవసనిశీ

చూసినట్టు అనిపించింది. గ్లాసులోని వైన్ ఇటూ అటూ, అటూ ఇటూ ఊగిపోయింది.

"మంచి ప్లాన్ చెప్పు," రెట్టించిందామె.

"ప్లాన్... ప్లాన్..." అంటూ ఈసారి వైన్‌ని సిప్ చెయ్యలేదు. తాగేశాను.

పాపం కృష్ణ! ఏ పాపం చేశాడని? వాణ్ణెందుకు ఈమె చంపాలనుకుంటున్నది. అయ్యయ్యో! గుండెల్లోనే గుండెలు బాదుకున్నాను.

"ఆ ఇడియెట్‌ని చంపకపోతే నేను బ్రతకలేను. నేను బ్రతక్కపోతే, నువ్వు బ్రతకవు. అవునా?" అడిగిందామె.

ఏం చెయ్యాలో తెలియలేదు. అవునన్నట్టుగా తలూపాను.

"ప్రేమించి పెళ్లి చేసుకుని, నన్నెంతగా హింసిస్తున్నాడో తెలుసా? జరిగిందంతా నీకు అనేకసార్లు చెప్పాను. మళ్లీ చెప్పమంటే చెబుతాను," అన్నది. కళ్లు చెమర్చుకున్నది. ఊరుకో అందామనుకున్నాను. కాని అనలేదు. ఊరుకున్నాను. నాలుగు జీడిపలుకులు తీసుకుని, నోట్లో వేసుకున్నాను.

"ప్రేమించి పెళ్లి చేసుకున్న నన్ను ఇక్కడ పెట్టి, పూనాలో మరొకదాన్ని ఉంచుకున్నాడు. కృష్ణగాడు తక్కువ్వాడు కాదు."

కాదన్నాను అప్రయత్నంగా.

ఆశ్చర్యంగా నన్ను చూసిందామె. అన్నదిలా.

"నువ్వు కృష్ణకు వ్యతిరేకంగా మాట్లాడడం ఇది మొదటిసారి. గమనించావా?"

సమాధానంగా సన్నగా వెర్రిగా నవ్వాను. టాపిక్ మార్చివేస్తే కొంతలో కొంత సుఖం అనుకున్నాను. అన్నానిలా.

"వేచిన జీడిపప్పు తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది అంటారు, నిజమేనా?"

"నిజమే! బరువు కూడా తగ్గుతాం. షుగర్ కూడా తగ్గుతుంది," అన్నదామె. "కంటిచూపు కూడా మెరుగు పడుతుంది," అన్నది.

"నీకు ఓ సంగతి తెలుసా? నా కంటిచూపు తగ్గించేందుకు కూరల్లో ఉప్పు అధికంగా వేస్తాడు కృష్ణ. వద్దువద్దన్నా వినడు. తినమని బలవంతం చేస్తాడు. అంతేకాదు, ఎప్పుడూ నాకోసం పిజ్జా, బర్గర్లే ఆర్డర్ చేస్తాడు. అవి తింటే కంటి రక్తప్రసరణ దెబ్బతిని, నా చూపు మందగిస్తుందని ఓ ఆశ. కూల్ డ్రింక్స్ తాగమని పోరు పెడతాడు. ఎందుకంటే రక్తంలో చక్కెరస్థాయిలు పెరిగి, నా కంటిచూపు పోతుందని నమ్మకం. నా కంటి చూపునిలా హరించే ప్రయత్నాలు చేసే కృష్ణగాణ్ణి ఏం చేసినా పాపం లేదు. వాణ్ణి చంపితీరాల్సిందే," అన్నదామె.

గ్లాసులోని వైన్‌ను ఒక్కగుక్కలో తాగేసింది. కళ్లు పెద్దవి చేసి, నన్ను చూసింది. ఆ చూపుకి ఎంతగా భయపడ్డానంటే... గుండెల్లో కత్తులు దిగినా అంతగా భయపడననిపించింది. అంతలో కాలింగ్ బెల్ శబ్దం వినవచ్చింది.

"ఈ వేళప్పుడు ఎవరై ఉంటారు?" అడిగిందామె. తలుపు తెరిచేందుకు కుర్చీలోంచి లేచి ముందుకు నడిచింది.

ఎవరై ఉంటారు? కొంపదీసి వచ్చింది శేఖర్ కాదుకదా? ఇంతవరకూ ఈ ఆలోచనే రాలేదు. ఆమె నన్ను శేఖర్ అనుకుంటున్నది. నేను కాదు. కాదన్న విషయాన్ని చెప్పలేకపోయాను. ఇప్పుడు వచ్చింది శేఖరయితే నాగతేంగాను? దేవుడా! అనుకున్నాను. భయం మనిషిని చంపేస్తుంది అంటారుగాని, ఒకొక్కసారి అది మనిషికి ఎక్కడలేని ధైర్యాన్నీ, తెగింపునూ కలుగజేస్తుంది. ఆ తెగింపుతోనే నేను వెళ్లి నా రూంలో దాగాను. గమనించసాగానంతా.

మూడోమనిషి వచ్చిన అలికిడి లేదు. ఎవరో ఏదో అడిగితే తనేదో చెప్పి పంపించేసిందామె. తలుపులు మూసేసింది. తిరిగొచ్చింది.

"శేఖర్," అని పిలిచింది.

"వస్తున్నాను," అని గదిలోంచి బయటపడ్డాను.

"వచ్చింది ఎవరు?" అడిగాను.

"సెక్యూరిటీ గార్డ్," అన్నదామె.

"వెధవ లేటుగా వచ్చాడు. వచ్చినందుకు బెల్ కొట్టి మరీ సారీ చెప్పాడు," అన్నది.

వైన్ బాటిల్ ఇద్దరం పూర్తిగా తాగేశాం. అనుకున్న దానికన్నా ఎక్కువ తాగినా నాకేం మత్తులేదు. స్పృహలోనే

ఉన్నాను. జీడిపప్పు, పెసర పుణుకులూ దమాయించి తినేశాం. ఆకలన్నదే లేదు.

వర్షం తగ్గుముఖం పడితే చాలు! పారిపోవాలి ఇక్కణ్ణుంచి అనుకున్నాను. గుడ్ నైట్ అన్నదామె. కొంచెం మత్తులో ఉన్నట్టుంది. తూగుతూ తన గదిలోనికి వెళ్లి తలుపు మూసుకున్నది.

అసలు ఇది కృష్ణగాడి ఇల్లేనా? ఈమె కృష్ణగాడి భార్యేనా?

తెలుసుకోవాలనిపించింది. వాళ్లిద్దరూ కలసి ఉన్న ఫోటోల కోసం గోడలన్నీ వెదికాను. ఎక్కడా, ఏ గోడకీ ఎలాంటి ఫోటోలూ లేవు. ఎవరివో పెద్దపెద్ద పెయింగ్స్ ఉన్నాయంతే!

నా గదికి చేరుకున్నాను. అక్కడి కిటికీలోంచి బయటకు చూశాను. జడి తగ్గిందిగాని, వర్షం నిలిచి కురుస్తున్నది. ఓ రెండు మూడుగంటల్లో తెరిపి ఇస్తుందని పించింది. వరద కూడా అంతగా లేదు.

రాత్రి ఒంటిగంటయిందిప్పుడు. తెల్లారుజాము మూడు నాలుగు గంటలవేళ వర్షం తెరిపిస్తే... పరుగు దీయడమే అనుకున్నాను. బాల్కనీలో ఆరేసిన బట్టలు తెచ్చాను. ప్లాస్టిక్ కవర్లో దాచి, సూట్ కేస్‌లో పెట్టాను. పలాయనానికి సిద్ధమయ్యాను. ఇటు గోడ గడియారాన్నీ, అటు కిటికీలోంచి వర్షాన్నీ చూస్తూ కూర్చున్నాను.

అనుకున్నట్టుగానే నాలుగుగంటల వేళకి వర్షం తెరిపిచ్చింది. ఆలస్యం చేయలేదు. సూట్ కేస్ అందుకుని బయటపడ్డాను. వీధిగేటుకి తాళం వేసి ఉంది. పైనుంచి దూకాల్సిందే అనుకున్నానుగాని, సెక్యూరిటీగార్డ్ నాకు ఆ అవకాశం ఈయలేదు. గేటు తాళం తీసిపెట్టాడు. రక్షించాడనుకున్నాను.

“మీరు వెళ్లిపోయేటప్పుడు మేడం మీకు ఈ లెటర్ ఇమ్మన్నారు,” అన్నాడు గార్డ్. లెటర్ అందించాడు. అందుకుని, గబగబా నడిచాను. ఆటో దొరికింది. రైల్వేస్టేషన్‌కి చేరుకున్నాను. రైలెక్కి అది బయల్దేరే వరకూ ఆందోళనగా గడిపాను. ఎప్పుడయితే రైలు బయల్దేరిందో అప్పుడు చలచల్లనిగాలిలో, తెలతెల్లని వెలుగులో మేడం ఇచ్చిన లెటర్ తీసి చదివాను.

నమస్తే!

జడివానలో మీరు నా ఇంటి గుమ్మం తొక్కారు. మీరెవరో నాకు తెలియదు. తెలియకపోయినా మీకు ఆ సమయంలో ఆతిథ్యం అవసరం. లేకపోతే ఆ వర్షంలో ఎక్కడకి పోతారు? ఏమైపోతారు? పైగా బాగా తడిసి ఉన్నారు. అందుకే మిమ్మల్ని లోనికి ఆహ్వానించాను.

మీరెవరో కృష్ణకోసం వచ్చారని మీ మాటలవల్ల తెలిసింది. ఆ పేరును ఆధారం చేసుకుని, మీకు ఓ పేరు పెట్టి, మీతో రాత్రంతా సరదాగా గడిపాను. మీరు వైన్ తాగుతారని, మీ సూట్ కేస్‌లో ఉన్న సగం బాటిల్ వైన్ చూసి తెలుసుకున్నాను. మీరు స్నానానికి వెళ్లినప్పుడు మీ సూట్ కేస్‌లో ఏమున్నవీ కావాలనే చూశాను. నా జాగ్రత్త నాది.

నాకూ వైనంటేనే ఇష్టం. ఈ వర్షారాత్రి మీతో వైన్ సేవిస్తూ మంచి కాలక్షేపం చేయొచ్చు అనుకున్నాను. అయితే ఒంటరి ఆడదాన్నని గమనించి, నాపై మీరెలాంటి అఘాయిత్యాలకూ పాల్పడకూడదని, మర్డర్ కథాంశం ప్లాన్ చేశాను. నా ప్లాన్ సరిగానే పనిచేసింది. మీరు వణకిపోయారు. నాకు చెప్పకుండానే మీరు పారిపోతారని తెలుసు. అందుకే ఈ ఉత్తరం ఈయమని సెక్యూరిటీ గార్డ్‌కి అందజేశాను.

మీరు స్పృహలో ఉన్నాననుకున్నారుగాని, మీకళ్లు మూతలుపడ్డాయి. ఒళ్లూ పై తెలియక నిద్రపోయారు మీరు. ఓ రెండుగంటలపాటు బాగా నిద్రతీశారు. మీకు ఆ సంగతి తెలియదు.

ఎనీ హౌ! ఇద్దరం ఓ రాత్రంతా హాయిగా గడిపాం. గడిపేందుకు ఓ మంచి అవకాశాన్నిచ్చారు నాకు. థాంక్యూ!

ఇట్లు
సుకన్య, సైకాలజిస్ట్,
స్ట్రీట్ నెం:1, విల్లా నెంబర్ 11,
ఐలండ్ విల్లాస్, హైదరాబాద్.

కావాలనే అడ్రస్ రాసినట్టనిపించింది. పరిశీలనగా చూశాను. స్ట్రీట్ నెం: 1... అంటే వన్ వర్షంలో నాకు సెవెన్‌గా కనిపించిందన్నమాట! తప్పు అడ్రస్‌కి చేరుకున్నాను. దెబ్బయిపోయాను అనుకున్నాను. నవ్వుకున్నాను.

జలపతి & శ్రీ అట్లూరి

# అమ్మ తల్లో! పెద్ద హీరోయిన్‌లంతా తల్లులే!

*అమ్మతనం... ఏ అమ్మాయికైనా ఇదో అద్భుతమైన అనుభవం. బిడ్డతో అమ్మ అనిపించుకోవాలని ప్రతి మహిళ కోరుకుంటుంది. అయితే హీరోయిన్లు మాత్రం ఈ విషయంలో తటపటాయిస్తుంటారు. తమ కెరీర్‌కు భంగం కలుగుతుందని అనుమానపడుతుంటారు. అందుకే చాలామంది పెళ్లికి దూరంగా ఉంటారు. మరికొంతమంది పెళ్లి చేసుకున్నా, పిల్లల్ని కనడానికి గ్యాప్ ఇస్తుంటారు. అయితే ఇవన్నీ ఒకప్పుడు. ఇప్పుడు ఇండస్ట్రీలో చాలా మార్పు వచ్చింది. ఓవైపు కెరీర్ కొనసాగిస్తూనే, మరోవైపు చాలామంది హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకుంటుంటే, ఇంకొంతమంది హీరోయిన్లు అయితే ఏకంగా మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నారు. పెళ్లి చేసుకొని పిల్లల్ని కని ఫ్యామిలీ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తూనే, మరోవైపు కెరీర్ ను బ్రహ్మాండంగా కొనసాగిస్తున్నారు.*



ఉదాహరణకు అలియాభట్‌నే తీసుకుంటే, ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోంది అలియాభట్. అదే టైమ్‌లో రణబీర్ కపూర్‌ను పెళ్లి చేసుకుంది. పెళ్లి చేసుకుంటే కెరీర్‌కు ఇబ్బంది అవుతుందని ఆమె భావించలేదు. అంతేకాదు, పెళ్లి చేసుకున్న మూడు నెలలకే బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు ప్రకటించింది. అలా ఏడాది తిరక్కుండానే తల్లయింది.

రణబీర్ కపూర్‌కు స్పానిష్ ఫుట్‌బాల్ క్లబ్ అంటే ఇష్టం. అందుకే కూతురు పేరును జెర్సీ పై ముద్రించి, దాన్ని గోడకు అతికించి ఫొటో దిగారు. కూతురుకు రాహా అనే పేరు పెట్టారు. ఈ పదానికి అర్థాల్ని కూడా వివరించింది అలియాభట్. రహా అంటే స్వాహిలీలో ఆనందం అని అర్థం అంట. ఇక సంస్కృతంలో ఈ పదానికి వంశం, బంగ్లాలో ప్రశాంతత, అరబిక్‌లో శాంతి, స్వేచ్ఛ అనే అర్థాలున్నాయని అలియా తెలిపింది.

పాప పుట్టగానే ఈ పేరుకు ఉన్న అర్థాలన్నింటినీ తాము అనుభూతి చెందామని, అలా రహా సార్థక నామ ధేయురాలు అనిపించుకుందని అలియాభట్ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. రహా రాకతో తమ జీవితాలు కొత్తగా మొదలయ్యాయని తెలిపిన అలియా... ఓవైపు కూతురితో గడుపుతూనే, మరోవైపు సినిమాలతో కూడా బిజీగా ఉంది.

ఇక తాజాగా దీపిక పదుకోన్ కూడా తల్లయింది. అయితే అలియాభట్‌లా పెళ్లయిన వెంటనే ఈమె పిల్లలు ప్లాన్ చేయలేదు. రణ్వీర్‌సింగ్‌ను పెళ్లాడిన తర్వాత తల్లవ్వడానికి చాలా గ్యాప్ తీసుకుంది.

2013 నుంచి ప్రేమించుకుంటున్నారు రణ్వీర్–దీపిక. రామ్‌లీలా సినిమావాళ్లను ఒక్కటి చేసింది. అప్పట్నుంచి సీక్రెట్‌గా ప్రేమించుకున్న ఈ జంట.. 2018లో ఇటలీలో పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత తల్లిదండ్రులుగా మారడానికి మాత్రం చాలా గ్యాప్ తీసుకున్నారు. పెళ్లయిన ఆరేళ్లకు దీపిక తల్లయింది.

దీపిక దంపతులకు ఆడబిడ్డ జన్మించింది. పాపకు దువా అని పేరు పెట్టుకున్నారు. రణ్వీర్–దీపిక కూతురు పేరు దువా పదుకోన్ సింగ్. ఈ పేరుకు ప్రార్థన అని అర్థం. తమ ప్రార్థనలకు ప్రతిఫలంగా పాప పుట్టిందని, అందుకే ఆ అర్థం వచ్చేలా పేరు పెట్టామని దీపిక పదుకోన్ ప్రకటించింది. ముంబయిలోని హెచ్.ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్‌లో బిడ్డకు జన్మనిచ్చింది దీపిక. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలవల్ల ఆమె తొమ్మిది రోజుల పాటు హాస్పిటల్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. డిశ్చార్జ్ అయి ఇంటికొచ్చిన తర్వాత పూర్తిగా విశ్రాంతి తీసుకుంది. ఇప్పుడిప్పుడే మళ్లీ సినిమాల్లో నటిస్తోంది. *కల్కి–1* సెట్స్ పై ఉంటుండగా తల్లయిన దీపిక, *కల్కి–2* నుంచి తప్పుకుంది. అంతకంటే ముందే స్పిరిట్ అనే సినిమా నుంచి తప్పుకుంది. స్పిరిట్ సినిమా నుంచి తప్పుకొని, అల్లు అర్జున్–అట్లీ సినిమాకు కాల్షీట్లు ఇచ్చిన దీపిక, *కల్కి–2* నుంచి తప్పుకొని షారూక్ సినిమాకు కాల్షీట్లు కేటాయించింది. పెళ్లి తర్వాత కూడా దీపికకు ఏమాత్రం క్రేజ్ తగ్గలేదని చెప్పడానికి ఇదొక ఉదాహరణ.



మరో హీరోయిన్ కియరా అద్వానీ కూడా తల్లయింది. ఇటు టాలీవుడ్, అటు బాలీవుడ్‌లో క్రేజ్ ఉన్న టైమ్‌లోనే ఆమె మాతృత్వంలోకి అడుగుపెట్టింది. *వార్–2* సినిమా సెట్స్ పై ఉంటుండగా గర్భం దాల్చిన కియరా, పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. త్వరలోనే ఆమె తన సినీ కెరీర్‌ను కొనసాగించబోతోంది.

షేర్షా సినిమా టైమ్‌లో కలుసుకున్నారు కియరా–సిద్దార్థ్. అప్పట్నుంచి ఇద్దరూ చాలా క్లోజ్ అయ్యారు. ఆ సినిమా రిలీజ్ అయ్యే టైమ్‌కే వాళ్ల డేటింగ్ వ్యవహారం బయటకొచ్చింది. అలా చాన్నాళ్లు ప్రేమించుకున్న ఈ జంట, 2023 ఫిబ్రవరిలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. తాజాగా తల్లిగా మారింది. ఈ ఏడాది *గేమ్ ఛేంజర్, వార్–2* సినిమాల్లో కనిపించిన కియరా అద్వానీ, వచ్చే ఏడాది యష్ హీరోగా రాబోతున్న టాక్సిక్ సినిమాలో మెరవనుంది. పాపకోసం కాస్త గ్యాప్ తీసుకుంటానని ప్రకటించిన ఈ ముద్దుగుమ్మ త్వరలోనే మరిన్ని సినిమాలు చేయబోతోంది. ఎందుకంటే, ఆమె కున్న క్రేజ్ అలాంటిది.

జెనీలియా కూడా మళ్లీ సినిమాల్లోకి వచ్చింది. టాలీవుడ్‌కు పరిచయం అక్కర్లేని పేరిది. ‘అంతేనా... వీలైతే నాలుగు మాటలు... కుదిరితే కప్పు కాఫీ,’ అంటూ *బొమ్మరిల్లు* సినిమాతో ఒక్కసారిగా స్టార్ అయిపోయింది. *సుమంత్* హీరోగా రూపొందిన *సత్యం* సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన జెనీలియా... ఆ తర్వాత *సై, హ్యాపీ, ఆరెంజ్, రెడీ* లాంటి ఎన్నో సినిమాలు చేసింది.



అదే ఊపులో బాలీవుడ్‌లో కూడా అడుగుపెట్టిన ఈ నటి, హీరో రితేశ్ దేశముఖ్‌తో ప్రేమలో పడింది. డేటింగ్ మొదలుపెట్టిన కొన్నాళ్లకే ఇద్దరూ చాలా క్లోజ్ అయిపోయారు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అలా చకచకా వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన జెనీలియా, పిల్లల విషయంలో కూడా గ్యాప్ తీసుకోలేదు. 2014లో పెద్ద కొడుకు రియాన్, 2016లో చిన్న కొడుకు రాహిల్‌కు జన్మనిచ్చింది.

ఇలా డేటింగ్, పెళ్లి, పిల్లలతో తెలియకుండానే పదేళ్లు గడిచిపోయాయి. ఇప్పుడామె ఫ్రెష్‌గా సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చింది. నిజానికి ఆమె రీ ఎంట్రీ ఇస్తానంటే ఎవ్వరూ ప్రోత్సహించలేదు.

'పదేళ్ల తర్వాత తిరిగి సినిమాల్లోకి వస్తున్నావా? ఇది ఏమాత్రం వర్కౌట్ కాదు,' అంటూ చాలామంది నిరాశపరిచారని, కానీ ధైర్యంగా ఎంట్రీ ఇచ్చానని ఓ సందర్భంలో జెనీలియా చెప్పుకొచ్చింది.

భర్త రితేశ్ దేశముఖ్‌తో కలిసి నేను నటించిన వేద్‌తో రీ ఎంట్రీ ఇచ్చిన జెన్నీ, ఆ తర్వాత సితారె జమీన్ పర్, జూనియర్ వంటి సినిమాల్లో నటించింది. ప్రస్తుతం సౌత్‌లో జెనీలియాకు మంచి డిమాండ్ ఉంది. అయితే ఆచితూచి పాత్రలు ఎంపిక చేసుకుంటానంటోంది ఈ హాసిని అలియాస్ జెనీలియా.

ఐశ్వర్యరాయ్ కూడా పెళ్లి తర్వాత తన సినీ కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కొనసాగించింది. ప్రస్తుతం ఆమెకు అవకాశాలు తగ్గినప్పటికీ గురు, రావణ్, రోబో, పొన్నియన్ సెల్వన్ లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్ని పెళ్లి తర్వాతే చేసింది ఐష్. ఒక దశలో ఆమె బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కూడా పెద్దగా గ్యాప్ తీసుకోలేకపోయింది. కెరీర్‌లో అంత బిజీ అయిపోయింది ఐశ్వర్యరాయ్. ప్రస్తుతం ఆమె సినిమాలు తగ్గించేసింది. తన వయసుకు, ఇమేజ్‌కు తగ్గ పాత్రలు వస్తేనే చేస్తానంటోంది.



కరీనాకపూర్ కూడా అంతే. పెళ్లి తర్వాత అద్భుతంగా తన కెరీర్ కొనసాగించింది. యుక్త వయసులో ఉన్నప్పుడు కొన్నాళ్లపాటు షాహిద్‌కపూర్‌తో డేటింగ్ చేసిన ఈ హీరోయిన్, ఆ తర్వాత సైఫ్ అలీఖాన్‌కు కనెక్ట్ అయింది. ఇద్దరి మధ్య వయసు తేడా చాలా ఉన్నప్పటికీ, అప్పటికే సైఫ్‌కు పెళ్లయి పిల్లలు ఉన్నప్పటికీ వీళ్ల ప్రేమకు ఏదీ అడ్డు కాలేదు. అలా కొన్నేళ్లు ప్రేమించుకొని 2012లో సైఫ్‌ను పెళ్లాడింది కరీనా.

పెళ్లి తర్వాత కూడా తన కెరీర్‌ను బ్రహ్మాండంగా కొనసాగించింది. రౌడీ రాథోడ్, బాంబే టాకీస్, సింగం రిటర్న్స్, భజరంగీ భాయ్‌జాన్‌లాంటి ఎన్నో హిట్ సినిమాల్ని పెళ్లి తర్వాతే చేసింది కరీనాకపూర్. ఓవైపు పిల్లలకు జన్మనిస్తూనే, మరోవైపు సినిమాలు చేసింది. ఇప్పటికీ ఆమె ఏడాదికి కనీసం రెండు సినిమాలకు తగ్గకుండా చేస్తోంది. ప్రస్తుతం ఆమె వయసు 45 ఏళ్లు. ఈ సంఖ్య చెబితే తప్ప, ఆమెకు అంత వయసు ఉంటుందని ఎవ్వరూ ఊహించలేరు. అంతలా గ్లామర్ మెయింటైన్ చేస్తూ, ఇండస్ట్రీలో దూసుకుపోతోంది కరీనా కపూర్.

రాధికా ఆప్టే, ఎమీ జాక్సన్ లాంటి హీరోయిన్లు కూడా బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కూడా స్టార్ స్టేటస్ కొనసాగిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, మరాఠీ, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో సినిమాలు చేసిన రాధికా ఆప్టే... కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే బ్రిటిష్ వయొలినిస్ట్ బెనెడెక్ట్ టేలర్‌ను పెళ్లాడింది. 2012లో వివాహం జరగ్గా 12 ఏళ్ల తర్వాత బిడ్డకు జన్మనిచ్చింది రాధికా ఆప్టే. బిడ్డకు జన్మనిచ్చిన వారంరోజులకు ఓ ఫొటో పోస్టు చేసింది. వర్క్ లైఫ్ అంటూ ల్యాప్ పెట్టుకొని పనిచేస్తూ, మరోవైపు బిడ్డకు పాలిస్తోంది.

అలా తనకు కూతురు పుట్టిన విషయాన్ని రాధిక బయటపెట్టింది. థియేటర్ ఆర్టిస్టుగా కెరీర్ మొదలుపెట్టిన రాధిక తెలుగులో లెజెండ్, లయన్, రక్తచరిత్రలాంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. రెగ్యులర్ హీరోయిన్ పాత్రలతోపాటు సెమీ న్యూడ్ చిత్రాల్లోనూ ఈమె నటించి, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఓవైపు బిడ్డను చూసుకుంటూనే, మరోవైపు కెరీర్‌ను కొనసాగిస్తోంది. అమీ జాక్సన్ కూడా అంతే. ఓవైపు పిల్లల్ని చూసుకుంటూ, మరోవైపు కెరీర్ కొనసాగిస్తోంది.



వీళ్లు మాత్రమేకాదు, అతియా శెట్టి, రిచా చద్దా, యామీ గౌతమ్‌లాంటి చాలామంది హీరోయిన్లు బాలీవుడ్ కెరీర్ కొనసాగిస్తూనే, మాతృత్వాన్ని ఆస్వాదించారు. ప్రస్తుతం వీళ్లకు సినిమా అవకాశాలు తగ్గి ఉండొచ్చు కానీ, ఓటీటీ, టెలివిజన్ రూపంలో వీళ్లు బిజీగానే తమ కెరీర్ కొనసాగిస్తున్నారు.

ఇక ఇలియానా కూడా రేపోమాపో మరోసారి తెర పైకి రానుంది. కచ్చితంగా రీ ఎంట్రీ ఇస్తానని ఇదివరకే ప్రకటించిన ఈ గోవా బ్యూటీ, ప్రస్తుతం తన ఫ్యామిలీ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఒకప్పుడు మహేష్, ప్రభాస్, ఎన్టీఆర్‌లాంటి స్టార్స్ అందరితో సినిమాలు చేసింది ఇలియానా. ఆ తర్వాత బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అక్కడ కొన్ని సినిమాలు చేసినా అంతగా గుర్తింపు రాలేదు. ఆ తర్వాత మైఖేల్ డోలన్‌ను పెళ్లాడింది. పెళ్లి తర్వాత కూడా కెరీర్ కొనసాగించింది. అయితే పిల్లలు పుట్టడంతో గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోంది. ఇలియానా రీ ఎంట్రీ ఇస్తే బాగుండని చాలామంది ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

2006లో దేవదాస్ చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది ఇలియానా. చివరిగా 2018లో రవితేజతో అమర్ అక్బర్ ఆంటోనీ సినిమా చేసింది. 2023లో మైఖేల్ డోలన్ అనే విదేశీయుడిని పెళ్లి చేసుకొని అమెరికా వెళ్లిపోయింది. అదే ఏడాది చివరిలో కొడుక్కి జన్మనిచ్చింది. ఈ ఏడాది జులైలో రెండో కొడుకు పుట్టినట్లు ఇలియానా ప్రకటించింది. ఇలా ఇద్దరు పిల్లల బాధ్యతల్ని చూసుకుంటున్న ఈ హీరోయిన్, వచ్చే ఏడాది తెరపైకొచ్చే అవకాశం ఉంది.

స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ కూడా త్వరలోనే మాతృత్వాన్ని ఆస్వాదించబోతోంది. ప్రస్తుతం ఆమె గర్భంతో ఉంది. ఈ నెలాఖరుకు ఆమె పండంటి బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ విషయాన్ని కత్రినా దంపతులు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా బేబీ బంప్‌తో ఉన్న కత్రినా ఫొటోలను కూడా షేర్ చేశారు. 'కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. మా జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకుతున్నాం,' అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు విక్కీ–కత్రినా. వీరిది ప్రేమ వివాహం. 2021 డిసెంబర్‌లో హిందూ సంప్రదాయ పద్ధతిలో వీరు వివాహం చేసుకున్నారు. రాజస్థాన్‌లోని ఓ రిసార్ట్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. అలా పెళ్లయిన నాలుగేళ్లకి తల్లవుతోంది కత్రినా కైఫ్. బిడ్డ పుట్టిన తర్వాత కొన్ని రోజులు గ్యాప్ తీసుకొని, తిరిగి కెరీర్‌ను కొనసాగిస్తుంది. ✽

# Unveiling The Box Of Your Luxury Home

## SESHAIAH BELLAM
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**